# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

10.12.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 161 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







## భారత్‌లో 1.5 లక్షల కోట్ల పెట్టుబడి



- మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకట
- ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
- స్వాగతించిన ప్రధాని మోడీ

మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫఫ్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్ల అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. 04



# సమ్మిట్ సక్సెస్

## అట్టహాసంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సదస్సు

- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ విడుదల
- సీఎం రేవంత్‌పై ఆనంద్ మహీంద్ర ప్రశంసలు
- విజన్ అద్భుతంగా ఉందన్న మాజీ ఆర్‌బీఐ గవర్నర్ దువ్వూరి



**హైదరాబాద్, డిసెంబర్ 9:** భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' విజయవంతంగా ముగిసింది. రెండురోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి దిశ, విజన్ డాక్యుమెంట్ ఆయనను బాగా ఆకట్టుకుందని వెల్లడించారు. సమ్మిట్ వేదికపై మాట్లాడిన ఆనంద్ మహీంద్రా టెక్నాలజీ ఎంత వేగంగా ఎదిగినా, డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత విస్తరించినా హ్యూమన్ టచ్‌కు ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదన్నారు. మానవీయ నైపుణ్యాన్ని ఏ సాంకేతికత భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా హ్యూమన్ స్కిల్స్‌కు కీలక పాత్ర ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత లక్ష్యాలను మరింత విస్తృతంగా, పెద్ద స్థాయిలో పెట్టుకోవాలని అనిపించిందని ఆనంద్ మహీంద్రా తెలిపారు.

మిగతా 2 లో



## రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

- రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు
- సీఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు

02

## ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- అందుకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి
- ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి
- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

03





## స్కూళ్లకు 6 రోజుల సెలవు

ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం 02



## టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు

ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్ 02

# తెలంగాణ ఇచ్చిన రోజు

- సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు
- వర్చువల్‌గా జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణ



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. 4 కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. 03



# ఇండిగోకు కేంద్రం షాక్

- ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత
- పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు
- ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సీఈఓ

2

దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## మరోసారి బాంబు బెదిరింపులు

అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు 2



## తెలంగాణలో చలి పంజా

- గణనీయంగా పెరిగిన చలి తీవ్రత
- సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు 02

## రాజ్యాంగాన్ని గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

- ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లోకి రాజ్యాంగ వ్యవస్థలు
- సర్‌పై చర్చలో రాహుల్ విమర్శలు

రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండా అని, ఆ ఎజెండా నే ప్రభుత్వం అమలు చేస్తోందని రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. 03





# స్కూళ్లకు 6 రోజుల సెలవు

**ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం**

**హైదరాబాద్, డిసెంబర్ 9:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుండటంతో, ప్రభుత్వం పలు దఫాలుగా సెలవులు ప్రకటించింది. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సుమారు ఆరు రోజుల పాటు విరామం దొరకనుంది. తొలి విడత పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల కోసం జనవరి 10, 11 తేదీల్లో పాఠశాలలకు సెలవులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ జనవరి 13, 14 తేదీల్లో జరగనుండగా, ఆ రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో అవి సాధారణ సెలవులుగా కలిసివచ్చాయి. అనంతరం మూడో విడత పోలింగ్ సందరరేగా జనవరి 16, 17 తేదీల్లో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు కార్మికులకు సైతం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు**



**హైదరాబాద్,డిసెంబర్ 9:** తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

**అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు**




**హైదరాబాద్, డిసెంబర్ 9:** మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు మెయిల్ వచ్చింది. బాంబు పేలకూడదంటే మిలియన్ డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మెయిల్‌తో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు.. ఐసోలేషన్ బే దగ్గర ఫ్లైట్‌ని ఉంచి పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఆ అనుమానాస్పద మెయిల్ న్యూయార్క్ నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఎలాంటి ముప్పు లేదని సెక్యూరిటీ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ఏడాదిలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి 20కిపైగా బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. 5 ఘటనల్లో నిందితుల గుర్తించారు. మిగతా కేసుల్లో విచారణ కొనసాగుతోంది.

# గ్లోబల్ సమ్మిట్ విజయవంతం

మొదటి పేజీ తరువాయి



ఆ డాక్యుమెంట్‌ను చూస్తే నిపుణుల అభిప్రాయాలు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆశయాలు కూడా ప్రతిబింబించినట్లు అనిపించిందన్నారు. యువత, మహిళలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలు సమతుల్యంగా ఇందులో పొందుపరిచినట్లు ప్రశంసించారు. ఇంత స్ఫూర్తి దాయకమైన విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆనంద్ మహీంద్రా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం స్పష్టమైన దిశ, ధైర్యమైన లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న నాయకత్వం తెలంగాణలో కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో మహిళలు నిర్వహిస్తున్న బ్యాటరీ తయారీ పరిశ్రమ తమకు గర్వకారణమని ఆనంద్ మహీంద్రా చెప్పారు. మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి రెండూ కలిసొచ్చేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. 4దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్న తన అనుభవంతో చూస్తే, రేవంత్ రెడ్డి తనకు ఒక సమఉజ్జీలా కనిపిస్తున్నారని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో ఈ తరహా నాయకత్వం కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, అగ్రనటుడు చిరంజీవి, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ.. దీర్ఘకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్‌ను రూపొందించారని కితాబిచ్చారు. 'స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని మొదట సీఎం నన్ను అడిగారు. అప్పటికే టెక్ మహీంద్రా యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నందున వద్దని చెప్పాను. అయితే, ఆయన లక్ష్యాలు, విజన్ విన్నాక తిరస్కరించలేకపోయాను. తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశాను. ప్రజలు కేంద్రంగా దీన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణ గొప్ప అభివృద్ధి సాధిస్తోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. 'హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచింది. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉంది. నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉంది. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఏటా 8-9 శాతం వృద్ధి సాధిస్తే.. తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదు ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీకి హబ్‌గా హైదరాబాద్ నిలిచింది. భౌతిక మౌలిక వసతులతోపాటు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగాలి. చైనా గ్వాంగ్‌డాంగ్ నమూనాను తెలంగాణ ప్రభుత్వం ఎంచుకుంది. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదు.. అన్ బీటబుల్ అని సుబ్బారావు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు విభిన్న ఆలోచనలతో వచ్చిన అందరికీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. అందరి సూచనలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. 'తెలంగాణ భవిష్యత్తుకు ఈ డాక్యుమెంట్ ఒక దిక్సూచి. డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని రంగాల మేధావుల సలహాలు తీసుకున్నాం. రాష్ట్రంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కూడా ప్రాధాన్యం ఇస్తాం' అని చెప్పారు.

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

- రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు
- సిఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు



**హైదరాబాద్, డిసెంబర్ 9:** తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూరాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటించాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబరిచింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. రాష్ట్రం రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్- డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు క్రైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రూ.9 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఏఐ-రెడీ డేటా పార్క్ ప్రకటించింది. రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా, పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యూల్స్ ఇండియా పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాయి. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది.. బ్యాక్‌టు బ్యాక్ మీటింగ్‌లు, వరుసగా మౌ సంతకాలతో రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పలు కంపెనీలతో చర్చలు జరిపారు. రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రావడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం కానుంది. ఈ పెట్టుబడులతో కొత్త సంస్థలు.. భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా రాబోతున్నాయి.. అయితే, పెట్టుబడుల సంఖ్య మరింత పెరగనుంది..

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

**ఓటమి భయంతో ఘాతుకం ● సంగారెడ్డి జిల్లాలో ఘటన**



**హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఒత్తిడితో కూడిన వాతావరణంలో సాగుతోంది. ఈ క్రమంలో పలుచోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ముగ్గురు అభ్యర్థులు మృతి చెందగా, సిద్దిపేట జిల్లాలో ఓ అభ్యర్థిపై కేసు నమోదైంది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీహెచ్ రాజు (36) ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్నికల్లో ఓడిపోతాననే ఆందోళనతో, నమ్మినవాళ్లే ప్రచారానికి రావడం లేదన్న మనోవేదనతో ఆయన చెట్టుకు ఉరేసుకుని మరణించారు. ఆదివారం రాత్రి తోటి అయ్యప్ప స్వాములతో తన ఆవేదన పంచుకోగా, వారు ధైర్యం చెప్పినప్పటికీ సోమవారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడలో 8వ వార్డుకు పోటీ చేస్తున్న పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో 8వ వార్డు అభ్యర్థి కొత్తొల్ల పద్మారావు (50) ఆదివారం రాత్రి ప్రచారం ముగించుకుని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణంతో ఆ వార్డులో పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య రెండుకు చేరిందని, ఎన్నికలకు ఎలాంటి ఆటంకం లేదని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వంగపల్లిలో సర్పంచ్ అభ్యర్థి చల్ల కమలాకర్ రెడ్డి బాండ్ పేపర్‌పై హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# చలి పంజా

**గణనీయంగా పెరిగిన చలి తీవ్రత**

**హైదరాబాద్,డిసెంబర్ 9 :** తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దాదాపు అన్ని జిల్లాల్లో కనిష' ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై దృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష' ఉష్ణోగ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి ఉన్నాయి. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.



# భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం



- అందుకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి
- ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి
- గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 9:** భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్‌లో వివరించారు. భవిష్యత్ నగరాన్నిఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. నిర్మాణరంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి. ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్ట్రిక్ట్ ) లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హోటళ్లు నిర్మిస్తాం. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది. భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది. వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది. ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం. లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు.

# ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ రద్దు కేసు

## విచారణ నేటికి వాయిదా వేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించి.. ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పిటిషన్‌పై నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో.. ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది.ఇక ఈ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతో పాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనలను వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రీసెట్ చేయాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురి కీలక నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు సైతం ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఫోన్ ట్యాపింగ్ అంశంపై వాస్తవాలు వెలికి తీయాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్‌లో కీలకంగా వ్యవహరించిన పలువురు ఉన్నతాధికారులను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. దాంతో ఫోన్ ట్యాపింగ్ జరిగింది వాస్తవమని సిట్ అధికారుల ధృవీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులను అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. అమెరికాలో ఉన్నారు. ఆయనను భారత్‌కు రప్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు ప్రయత్నాలు చేసింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభాకర్ రావు.. సిట్ అధికారులు అరెస్ట్ చేయకుండా ఉండాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రభాకర్ రావును ముందస్తు అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అనంతరం ఈ కేసు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు.. సిట్ అధికారులు సంధించిన పలు ప్రశ్నలకు ఎటువంటి సమాధానాలు ఇవ్వలేదు. మరోవైపు ప్రభాకర్ రావుకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును రేవంత్ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ కేసును బుధవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్తాడు

## మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, డిసెంబర్ 9:** మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో కోల్పోయిన ఇంకా అధికారంలోనే ఉన్నట్టు ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. పది సంవత్సరాల్లో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ సోషల్‌మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం, ఈ కారు, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోపించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లాలో 240 గ్రామ పంచాయతీలు ఉంటే 15 మంది ఏకగ్రీవమయ్యారన్నారు. స్థానిక సంస్థల్లో 80శాతం స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** రూపాయి బలహీనత ఎఫెక్ట్‌తో బంగారం, వెండి ధరలు భగభగ మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల తగ్గినట్లే తగ్గిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్ ధర తగ్గగా.. సిల్వర్ ధర పెరిగింది.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,30,090 ఉంది.. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ. 1,19,250 ఉంది. వెండి కిలో ధర రూ. 1,99,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ. 1,30,090, 22 క్యారెట్ల ధర రూ. 1,19,250 ఉంది. కిలో వెండి ధర రూ. 1,99,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,30,240, 22 క్యారెట్ల ధర రూ. 1,19,400 గా ఉంది. వెండి కిలో ధర రూ. 1,90,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,30,090, 22 క్యారెట్ల ధర రూ. 1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ. 1,90,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,30,910.. 22 క్యారెట్ల ధర రూ. 1,20,000 ఉంది. వెండి కిలో ధర రూ. 1,99,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ. 1,30,090, 22 క్యారెట్లు రూ. 1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ. 1,90,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి..

# సోనియాకు ఎంపి శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీని కలిసి ఆమెకు 79వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమతి సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మరియు శుభాభినందనలను తెలియజేశారు. జాతీయ రాజకీయాల్లో సోనియా గాంధీ దీర్ఘకాలిక సేవలు, నాయకత్వం, ప్రజాసేవ పట్ల సోనియా గాంధీ నిబద్ధతకు గాఢమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సందర్భంలో అనిల్ కుమార్ యాదవ్ సోనియా గాంధీ ఆశీర్వాదాలు కూడా పొందారు. దేశవ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తినిచ్చే ఆమె మార్గనిర్దేశక పాత్రను ఆయన ప్రశంసించారు.



# తెలంగాణ ఇచ్చిన రోజు

## సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు

## వర్చువల్‌గా జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణ

**హైదరాబాద్, డిసెంబర్ 9:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం అన్నారు. 4 కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. సోనియా గాంధీ జన్మదినం డిసెంబరు 9 నే అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం అన్నారు. డిసెంబర్ 9, 2009 న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు పక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇదని, ప్రకటన తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం. వాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం అని సిఎం అన్నారు. 2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటాం అని సిఎం ప్రకటించారు.

# రాజ్యాంగాన్ని గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

## ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి రాజ్యాంగ వ్యవస్థలు

## సర్‌పై చర్చలో రాహుల్ ఘాటు విమర్శలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయస్వయంసేవక్ సంఘ్ ఎజెండా అని, ఆ ఎజెండానే ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్ఎస్ఎస్ తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యావ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యతిరేకులను ప్రభుత్వం టా÷-గ్గ÷ట్ చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఈసీని వాడుకుంటున్నారని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని రాహుల్ ఆరోపించారు. ఈసీ నియామకంలో మోదీ, అమిత్‌షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్లకు మోదీ, అమిత్‌షా బహుమతులిస్తున్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మకయ్యాయని, తాను నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతున్నానని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, హరియాణాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. ఎన్నికల సీసీ ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని, ఫేక్ ఓట్లపై ఈసీ క్లారిటీ ఇవ్వలేదని చెప్పారు. తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటికీ ఈసీ సమాధానం ఇవ్వలేదని అన్నారు.

# రేణుకా చౌదరి శునకం వివాదంపై బీజేపీ సీరియస్

## రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేత

**న్యూఢిల్లీ, డిసెంబర్9 :** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. పార్లమెంట్ ప్రాంగణంలోకి శునకాన్ని తీసుకువచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసుపై విచారణ జరపాలని కమిటీని ఆదేశించారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున రేణుకా చౌదరి తన వాహనంలో ఓ శునకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె ప్రవర్తన సభా హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ బీజేపీ సభ్యులు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు. ఈ నోటీసును పరిశీలించిన ఛైర్మన్, తదుపరి విచారణ నిమిత్తం హక్కుల కమిటీకి (ప్రివిలేజ్ కమిటీ) పంపారు. ఈ కమిటీ రేణుకా చౌదరి వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, తన సిఫారసులతో కూడిన నివేదికను ఛైర్మన్‌కు సమర్పించనుంది. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఈ వివాదంలో తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉంది.




సంపాదకీయం

# గుదిబండగా మారిన వీసాల జారీ

ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీ-య విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదు టర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్-1 (అకాడమిక్) (ఎఫ్-1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం.. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023-24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్-1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.

# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్



- ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత
- పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు
- ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సీఈఓ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు. ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు పక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. తీవ్ర ఇబ్బందుల నడుమ.. డిసెంబర్ 5న 700 ÷÷-లట్లైను మాత్రమే నడపగలిగామని సీఈఓ వెల్లడించారు. అయితే.. సోమ, మంగళవారాల్లో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో మొత్తం 1800 విమానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం.. 138 గమ్య స్థానాలకు ఇండిగో ప్రయాణాలు కొనసాగుతు న్నాయన్న ఆయన.. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం(అ।నిబిసజీ ఉనీలబి)తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. కేంద్రంతో పూర్తి సహకారంతో ముందడగు వేస్తున్నట్టు తెలిపారు.

# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి


- మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకట
- ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
- స్వాగతించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి 17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ అపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

# వందేమాతర గీతం బెంగాల్‌కే పరిమితమా?

## ప్రియాంక వ్యాఖ్యలపై మండిపడ్డ అమిత్ షా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** పశ్చిమబెంగాల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం వందేమాతరంపై చర్చను చేపట్టిందంటూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తిప్పికొట్టారు. జాతీయ గేయం బెంగాల్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. జాతీయగేయాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభలో మంగళవారంనాడు జరిగిన చర్చలో అమిత్‌షా పాల్గొన్నారు. 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకోవడంపై చర్చ ఎందుకని కొందరు సభ్యులు ప్రశ్నిస్తున్నారని, అయితే కాలంతో సంబంధం లేకుండా దేశప్రజల్లో వందేమాతరం ఎప్పటికీ స్ఫూర్తి నింపుతూనే ఉందని అమిత్‌షా అన్నారు. ఆ గేయానికి గతంలోనూ ఎంతో ఔన్నత్యం ఉందని, 2047లోనూ ఉంటుందని చెప్పారు. వందేమాతర గేయాన్ని ఎందుకు చర్చించాలని ప్రశ్నించే వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముడిపెట్టి వందేమాతరం కీర్తిని తక్కువచేసి చూపాలని కొందరు అనుకుంటున్నారని విమర్శించారు. వందేమాతరం గేయాన్ని రచించిన బంకిం బాబు బెంగాల్‌లో పుట్టడం నిజమని, కానీ వందేమాతరం బెంగాల్‌కో, ఇండియాకో మాత్రమే పరిమితమైంది కాదని అన్నారు. దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన భారతీయ వీరులు ప్రపంచంలో అజ్ఞాతంగా ఎక్కడ కలిసినా వందేమాతరం అని నినదించేవారని అన్నారు. నేటికీ మన సరిహద్దుల్లో దేశ అంతర్గత భద్రత కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న మన బలగాల నోట నిరంతరం వందేమాతరం మారుమోగుతోందని అన్నారు. తరతరాలకు వందేమాతరం స్ఫూర్తినిస్తోందని, వందేమాతర గేయంపై ఉభయసభల్లోనూ చర్చ జరపడం వల్ల భవిష్యత్ తరాలవారు కూడా మన జాతీయ గేయం ప్రాధాన్యత, కీర్తిని తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. బుజ్జగింపు రాజకీయాల కోసం వందేమాతర గేయాన్ని కాంగ్రెస్ విడగొట్టి ఉండకపోతే దేశ విభజన జరిగి ఉండేది కాదని అమిత్‌షా విమర్శించారు. వందేమాతరం 100 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు దేశంలో ఎమ్జర్గ÷న్సీ విధించారని, దీంతో జాతీయ గేయం కీర్తిని చాటేందుకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. వందేమాతరం అంటూ నినదించిన వారిని ఇందిరాగాంధీ జైళ్లలో పెట్టించారని చెప్పారు. వందేమాతరంపై సోమవారంనాడు చర్చ జరిగినప్పుడు కూడా గాంధీ ఫ్యామిలీకి చెందిన ఇద్దరు గైర్హాజరయ్యారని గుర్తుచేశారు. జవహర్ లాల్ నెహ్రూ నుంచి ఇవాల్టి నాయకత్వం వరకూ వందేమాతర గేయాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారని విమర్శించారు.



# సౌదీ అరేబియా సంచలన నిర్ణయం

## మద్యం అమ్మకాలపై నిబంధనల సడలింపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది. రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు అనుమతివ్వడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రియాద్‌తో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో కూడా కొత్త మద్యం దుకాణాలను ఏర్పాటు చేయ-ంబోతున్నట్టు సమాచారం.

# 'గుండె'లు తీసిన బంటు!








## ఒక్క పదినిమిషాలు 'డాక్టర్-కోటు'ను పక్కనబెట్టాననుకో..

### నేనూ 'రౌడీ'నే.! బట్టలిప్పి.. ఉరికించి ఉరికించి కొడతా.. తెలుసా?

- ఏదో 'సద్వుకున్నం' కాబట్టి.. 'పేషెంట్లకు' ఇంత సర్వీస్ ఇస్తున్నం!
- ఏం మాకు తెలీదా 'జర్నలిజం' అంటే?
- మా వెనక ఎసుంటి-ఎసుంటి 'జర్నలిస్టులు' ఉన్నారో? తెలుసుకోవాలె!
- వాళ్లకంటే 'పోటుగాడా'.? రాయాలనుకుంటే వాళ్లు రాయలేరా.?
- తిక్కలేస్తే మేమే 'ఒక పేపర్' పెడతాం.. మా 'కెపాసిటీ' ఏంటో తెలుసుకుంటే మంచిది!
- మా మీదనే 'వార్త' రాసేంత దమ్ముందా? 'ఫాల్తు-నా కొడుక్కి'
- మేం 'యమదూతలమా'? మా 'డాక్టర్స్-గ్రూప్'లో ఒక్క 'మెసేజ్' పెడితే.. జీవితంలో 'ట్రీట్మెంట్' అనేదే దొరక్కుండా చేస్తా!
- మా మీద వ్యతిరేకంగా వార్తలు రాసే విలేకరులందరినీ 'మెడికల్ బాయికాట్' చేస్తాం!
- 'ఖబర్దార్'! అంటూ 'నేటి సాక్షి'పై నోరు పారేసుకున్న 'ఓ-హృదయం-లేని-వైద్యుడు' గారు!



ఆయన ఏదో 'ఇంత సద్వుకుని'.. పేషెంట్లకు సర్వీస్ ఇద్దామని డాక్టర్ అయ్యాడంట.! ఒక్క పదినిమిషాలు తాను డాక్టర్ కాదనుకుని.. 'స్టెతస్కోప్-కోటూ' పక్కనబెడితే? తానూ 'రౌడీ'యేనంట! అంటే.. 'అండర్ కవర్-రౌడీ' లెక్కన్నట్టు.! మా మీదనే 'వార్త'ను రాసేంత 'మొగోడా'? అంత 'పోటుగాడా'? మేం 'చెప్పింది' వార్తలుగా రాసుకోవాలె! అంతేగానీ.. ఇష్టం వచ్చినట్టు రాసుడుకాదు.! మేం 'యమ దూతలమా'? అట్లా రాస్తే.. 'మూసుక్కొని' ఉంటామనుకుంటున్నారేమో? బట్టలిప్పి, ఉరికించి ఉరికించి కొడతా.. 'ఫాల్తు-నా కొడుకుని' అంటూ 'నేటి సాక్షి' రిపోర్టర్ పై 'ఓ-హృదయం-లేని-వైద్యుడు' గారు తన 'నోటి దూల తీర్చుకున్నారంట!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



## దాదాపు అందరూ 'శంకర్ దాదా'లే!

'ఓపీ'తో మొదలవుద్ది వీరి దోపిడీ.! ఎంత చదువుకున్నోడైనా? ఎంత పరపతి ఉన్నోడైనా? మరెంత 'పోటుగాడు' అనుకునే విలేకరైనా.? 'ఓపీ-ఫ్రీ' అని సంకలుగుద్దుకునే 'నెత్తితక్వోల్ల' జేబు నుంచి 'ల్యాబ్'లో కొంత.. 'ఈసీజీ' పేరిట.. 'స్కానింగ్' పేరిట.. 'ఎక్స్-రే' పేరిట.. 'మెడికల్ షాపు'లో.. 'జెనిరిక్' మెడిసినే 'బ్రాండెడ్' కంపెనీ పేరు చెప్పి 'బీపీ' పెరిగే బిల్లు నూకిడిసిపెడతారని ఎప్పుడు గ్రహిస్తారో పాపం.! ఒకవేళ ఏదైనా 'పైరవీ' కోణంలో వచ్చి 'బిల్లు' తగ్గించమంటే 'దునియ'ల లేనంత బిల్లు రాసి.. 'రౌండ్' ఫిగర్ ఇచ్చిపో అంటూ 200% బిల్లు వేసి 75% పైరవీ అన్న చెప్పాడని.. నీ మొహం చూసి తగ్గిస్తున్నాని 'తియ్యగ' మాట్లాడి జేబులు నింపుకుంటుండ్రు. ఇక ముందే 'ప్యాకేజీ' గనుక మాట్లాడుకుంటే 'రిసెప్షన్'లో వేళాడదీసే చిన్న 'ధరల ఫ్లెక్సీ' కన్నా రూ.10,000 తగ్గించి ఇస్తామంటారు. ఇక వీరి వసూళ్లు ఎలా ఉంటాయంటే.. ఓపీ రూ. 300.. ల్యాబ్ రూ.1000-5000.. స్కానింగ్ రూ.500-3500.. 'అనస్థియా'కు ముందే ఇవ్వాలి రూ.3500.. 'పిల్లల డాక్టర్' అయితే డెలివరీ కాంగనే రూ.500 ఫీజు వచ్చి ఆపరేషన్ థియేటర్ లో చెక్ చేసినందుకు.. వెంటనే బేబి 'ఉమ్మనీరు' మింగిందని.. 'పచ్చకామెర్లు' వచ్చినైయని.. ఇలా రకరకాల భయాలు చెప్పి 'ఇంక్యుబేటర్'లో పెట్టాలి.. అదే గ్లాసు బాక్సుల్లో 3-4 రోజులు పెట్టి రూ.5000-20000 వసూలు చేస్తారు. ఇక ప్యాకేజీలోనైతే జనరల్ వార్డు.. స్పెషల్ రూం అయితే వేరే రేటు.. 'ఐసీయూ' వేరే బిల్లు..'విజిటింగ్' డాక్టర్ ల ఫీజు వేరే.. మధ్యలో వీరిచ్చే ట్రీట్‌మెంట్ఎక్కడైనా తేడా కొట్టి 'యాంటిబయాటిక్స్' వికటించో.. డోస్ ఎక్కువయ్యో.. ఇతరత్రా కారణాల వల్ల ప్రాణాపాయస్థితిలోకి వెళితే.. పరిస్థితి విషమించుతోంది.. హైదరాబాద్ వెళ్లండని.. 'అంబులెన్స్' వేరే బిల్లు వసూలు చేసి 'చేతులు దులుపుకుంటారు'.! లేకపోతే ఇక్కడే డిశ్చార్జి గనుక అయితే 'ఆయా'కు రూ.500-1000 వేరే.. 'స్వీపర్'కు వేరే రూ.500.. 'సిస్టర్స్'కు వేరే రూం.1000.. 'చాకలి'కి రూం.1000 వేరే.. ఇది హాస్పిటల్స్ లో 'మినిమం-మెనూ'.! ఈ లెక్కన 'ఓపీ' అయితే.. రోజుకు 'అక్షరాల లక్ష' రూపాయల సంపాదన అని ఎంత పిచ్చినాకొడుక్కైనా 'తెలిసిన-లెక్క'.! కాదనగలరా? ఇక ఇంతకంటే 'పెద్ద-రోగాలొస్తే' లక్ష రూపాయల నుంచి ఇళ్లమ-మ్మకునైనా బిల్లు కట్టాల్సిన పరిస్థితి ఉంటుంది.! దురదృష్టవశాత్తు పేషెంటు 'చస్తే' వారనుకున్న 'బిల్లు' కట్టినంకనే 'ట్రీట్‌మెంట్-తీసుకున్న శవాన్ని' ఇంటికి తీసుకుని వెళ్లాలి.! ఇదీ ఈ 'శంకర్ దాదా'ల 'మెడికల్ దందా'.!




'వైద్యో నారాయణో హరి' అని కీర్తించాల్సిన వైద్యులను.. ఇటీవల ధనదాహానికి అలవాటు పడి 'నిర్లక్ష్యపు ట్రీట్‌మెంట్' ఇస్తూ పేషెంట్ల మరణాలకు కారణమవుతున్నారని 'నేటి సాక్షి' దినపత్రికలో 'డాక్టర్.. యమదూతాస్' కేరాఫ్ 'ప్రైవేట్ హాస్పిటల్స్'! అన్న శీర్షికన ఓ ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనం జనాల్లో చర్చానీయాంశమవడమే గాకుండా 'డాక్టర్'లలోనూ 'హాట్ టాపిక్'గా మారిందని తెలిసింది. కాగా, ఈ విషయం కోరుట్ల పరిసర ప్రాంత ప్రైవేట్ హాస్పిటళ్ల డాక్టర్లు 'ట్రీట్ మెంట్' కోసం వచ్చే 'అమాయక పేషెంట్ల' నుంచి ఏ రకంగా దోచుకుంటున్నారు. ఎలాంటి చికిత్స అందిస్తున్నారు.. వారి 'నిర్లక్ష్యపు' వైద్యానికి పేషెంట్లు ఎలా ప్రాణాలు కోల్పోతున్నారు.. ఆ మరణాల వల్ల.. కారకులపై కేసులు కాకుండా పేపర్లలో వార్తలు రాకుండా.. బాధితుల బంధుమిత్రులు ఆందోళన చేపట్టకుండా 'సెటిల్‌మెంట్' చేస్తూ.. 'శవాల మీద ప్యాలాలు' ఏరుకునే మధ్యవర్తి బ్యాచులు ఎలా కాచుకుని అందుబాటులో ఉంటాయో 'నేటి సాక్షి' వెలుగులోకి తెచ్చింది.

### ఇంతకీ.. ఈయన గారికి కోపం ఎందుకు వచ్చిందంటే?

## నిర్లక్ష్యం ఎవరిది? శిక్ష ఎవరికి!?

నిజానికి పేషెంట్లు ఎప్పుడూ తమకేమైందో? ఏమొచ్చిందో? వచ్చింది ఎట్లా తగ్గుద్దో? దానికి ఎంత ఖర్చవుతుందో ఏం తెలీని అమాయకులు.! కానీ, వీరు ఎవరినైనా తాము అనుకున్న 'ఉచ్చు'లోకి లాగి 'వీలైనంత-పిండేస్తుంటారు'. ఇది నిరంతర ప్రక్రియ.. ప్రపంచం మొత్తంలో 'బేరమాడనిది ఒక్క హాస్పిటల్లో' మాత్రమే.! ఈ బలహీనతను ఆసరాగా చేసుకుని 'ఓపీ' నుంచి మొదలుకొని 'ఐపీ' వరకు దొరికిన కాడికి దోచుకుంటూ బిల్లు కట్టే వారికి 'బీపీ' పెంచడం వీరి ప్రత్యేకత.! దరిద్రమేంటంటే.? వీరి నిర్లక్ష్యం రిసెప్షన్ కౌంటర్‌లోనే మొదలవుతుంది. 'ప్రిస్క్రిప్షన్'లో పేరు రాసుకునే 'సిస్టర్'ను బతిమిలాడుకోవాలి.. 'మేల్ కాంపౌండర్'నూ రిక్వెస్ట్ చేయాలి.. 'ల్యాబ్ టెక్నీషియన్'నూ అడుక్కోవాలి.. 'ఫార్మాసిస్టు'నూ కాళ్లవేళ్లాపడాలి..ఇన్ పేషెంట్ అయితే.. 'నర్స్'లనైతే దయాదండంబెట్టాలి. ఇందులో ఎక్కడో చోట కొందరు మాత్రమే 'పేషెంట్'లకు సహకరిస్తారు. 'బిల్లు' మాత్రం 'జబర్దస్తీగా' వసూలు చేస్తుంటారు. ఇక్కడ నిర్లక్ష్యం 'వైద్య సిబ్బంది'ది కాదు.. ముమ్మాటికీ ఆ 'హాస్పిటల్ డాక్టర్'దే.! పేషెంట్‌ల నుండి ఇంత ఖరాఖండిగా వసూళ్లు చేయడంలో ఉన్న శ్రద్ధ 'ట్రీట్మెంట్' ఇవ్వడంలో ఎందుకుండదు. ఈ నేపథ్యంలోనే చాలా 'మెడికల్-మరణాలు' జరుగుతున్నాయన్నది బహిరంగ రహస్యమే..కానీ ఒప్పుకోరు. 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్నట్టు పేరుకే గొప్ప డాక్టర్.. అంతే.! మిగిలిన పనంతా చేతికింది 'సిబ్బంది' ఏదో 'యాంత్రికంగా' చికిత్స అందిస్తుంటారు. ఇలాంటి వారికే పనికిమాలిన 'రాజకీయాలు'.. 'యూనియన్లు'.. 'వీకెండ్ ఎంజాయ్'లు.. 'బాంక్వెట్ హాల్లో వీఐపీలతో మందుపార్టీ'లతో మస్తిమజా.! సో.. వీళ్లా 'ప్రాణదాతలు'? అని బయట టాకు.! వీళ్ల వల్లే కదా 'వైద్యం వికటించి' పేషెంట్ల మరణాలు జరిగేది? అప్పనంగా రోజుకు లక్ష సంపాదిస్తున్నారు కాబట్టే.. 'ఆస్థాన కట్టప్ప'లను జేబులో పెట్టుకొని తమ బండారాన్ని బయటపెట్టిన 'నేటి సాక్షి' లాంటి దినపత్రిక విలేకరులపై కడుపులో దాచుకున్న 'విషం' కక్కుతూ ఉంటారు.!




## దేనికైనా 'నేటి సాక్షి' ఎప్పుడూ.. రె'ఢీ'యే!

అయ్యా.! పేరు మోస్తున్న 'వైద్యులు' గారూ.. మీరు 'బట్టలుండగానే' కొడతారో? 'బట్టలిప్పి' ఉరికించి ఉరికించి కొడతారో.? మీ ఇష్టం.! మీ 'హాస్పిటల్'లోనే కొడతారా? హాస్పిటల్ నుంచి ఉరికించి కొడతారో మీరే రెడీ అవ్వండి.! రమ్మంటారో? వస్తారో? కూడా చెప్పండి.! అయితే.. ఈ నిర్ణయం మీరే తీసుకుంటారో? మీయసుంటి డాక్టర్లను 'కీలుబొమ్మ'ను చేసి ఇతరులెవరో ఆడించే 'పెద్దసారు' అనుమతి తీసుకుని వస్తారో మీ మీదే ఆధారపడి ఉంది.! ఒకవేళ 'బట్టలిప్పి ఉరికించి ఉరికించి కొట్టేకంటే ముందు'.. మీ 'ఆస్థాన-కట్టప్ప'లనూ.. 'శవాల మీద ప్యాలాలు' ఏరుకునే మధ్యవర్తి బ్యాచులనూ రప్పించుకోండి.! అలాంటి వాళ్లెవరూ లేరు.. నేను 'సింహం సింగిల్'గానే వస్తానుకుంటే కూడా ఓకే.! అలాగే 'రండి మాట్లాడుకుందాం'.! లేదంటే.. 'డాక్టర్స్-గ్రూప్'లో 'మెడికల్-బాయ్ కాట్' మెసేజ్ పెడతాన్నరని వినిపించింది.. సో.! అదైనా పెట్టండి.! ఇందులో 'మెడికల్ కోవర్ట్' ఉన్నారేమో చూసుకోండి.. మీటింగ్ పెట్టి చెప్పుకోండి 'నేటి సాక్షి'రిపోర్టర్ కు.. ఇలాంటి వార్తలు రాసే విలేకరులందరినీ 'మెడికల్-బాయ్ కాట్' చేయమని చెప్పండి.! ఫర్ యూ కైండ్ ఇన్ఫర్మేషన్ మై డియర్ డాక్టర్స్.. ఇది మీరిచ్చే 'షాంపిల్ మెడిసిన్' లాంటి వార్తనే.! అసలు 'మా ట్రీట్‌మెంట్' ఇంకా మొదలెట్టలేదండీ.. కమింగ్ సూన్ 'అతి త్వరలో.. మా రాబోవు చిత్రాలు' 'నేటి సాక్షి'లో వరుస కథనాలుగా.. థాంక్యూ వెయిట్ అండ్ సీ!

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | బుధవారం 10 డిసెంబర్ 2025

# మీ ఫోన్లను మీరు ఏ ప్రదేశంలో ఎలా పెట్టి ఉపయోగిస్తున్నారు..?

## ఇలా చేయడం చాలా ప్రమాదకరం..!

స్మార్ట్ ఫోన్లు అనేవి ప్రస్తుతం మన నిత్య జీవితంలో భాగం అయిపోయాయి. ఇంకా చెప్పాలంటే అవి మన నిత్యావసర వస్తువుగా మారాయి. ఫోన్లు లేకపోతే ఈ ప్రపంచాన్ని అసలు ఊహించుకోలేం అన్నంతగా పరిస్థితి మారింది. చాలా పనులను మనం ఫోన్లతో చక్కబెట్టుకుంటున్నాం. ఇప్పుడు 5జి అందుబాటులో ఉండడంతో చాలా వేగంగా అనేక పనులను చేసుకోగలుగుతున్నాం. అయితే అంతా బాగానే ఉంది కానీ ఫోన్లను వాడడంలోనే అసలు సమస్యంతా ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఫోన్లను ఎక్కడ పడితే అక్కడ పెట్టి ఉపయోగించకూడదని వారు హెచ్చరిస్తున్నారు. ఫోన్లను చాలా మంది అసలు ఏయే ప్రదేశాల్లో పెడుతుంటారు.. ఎలా వాడుతుంటారు.. వాటి వల్ల మనకు ఎలాంటి హాని కలుగుతుంది.. అన్న వివరాలను వైద్యులు తెలియజేస్తున్నారు.



**చార్జర్‌పై పెట్టడం..**

చాలా మంది ఫోన్లను చార్జింగ్ పెట్టి వాటిని కింద పెట్టేందుకు టేబుల్, స్టూల్ లాంటిది ఏదీ లేదని చెప్పి వాటిని చార్జర్‌పైనే పెడతారు. కానీ ఇలా చేయరాదు. దీని వల్ల రేడియేషన్ బాగా వస్తుందని వైద్యులు అంటున్నారు. కనుక ఫోన్లను చార్జింగ్ పెట్టినప్పుడు వాటిని చార్జర్లపై ఉంచరాదు. అలాగే ఓవర్ నైట్ చార్జింగ్ కూడా ఫోన్లను పెట్టరాదు. దాని వల్ల ఫోన్లు పేలిపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే చాలా మంది దిండు కింద ఫోన్లను పెట్టి నిద్రిస్తారు. ఇలా చేయకూడదు. ఇలా చేస్తే శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా చర్మ సమస్యలు వస్తాయి. కనుక నిద్రించేటప్పుడు ఫోన్లను దిండ్ల కింద అస్సలు పెట్టరాదు.

**జేబుల్లో ఉంచడం..**

అమ్మాయిలకు ఎక్కువగా ఫోన్లను వెనుక జేబులో పెట్టుకునే అలవాటు ఉంటుంది. కానీ ఇలా చేయడం వల్ల ఫోన్ నుంచి వచ్చే రేడియేషన్ కడుపు నొప్పి, కాళ్ల నొప్పిని కలిగిస్తుంది. కనుక ఫోన్లను బ్యాక్ పాకెట్లలో పెట్టరాదు. అలాగే పురుషులు ఎక్కువగా ఫోన్లను ప్యాంటు ముందు జేబులో పెడతారు. ఇలా చేస్తే ఫోన్ల నుంచి వచ్చే రేడియేషన్ వల్ల వీర్య కణాలు నాశనం అవుతాయి. దీంతో సంతానం కలిగేందుకు అవకాశం తక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అలాగే చాలా మంది నిద్రించేటప్పుడు తల పక్కన ఫోన్లను పెట్టి పడుకుంటారు. ఇలా చేయడం వల్ల ఫోన్ నుంచి విపరీతమైన రేడియేషన్ వస్తుంది. ఇది మెదడుపై ప్రభావం చూపిస్తుంది. దీని వల్ల మెదడులో కణతులు ఏర్పడే అవకాశం ఉంటుంది. అది బ్రెయిన్ ట్యూమర్‌కు దారి తీయవచ్చని వైద్యులు చెబుతున్నారు.

**చార్జింగ్ పెట్టినప్పుడు..**

ఇక చాలా మంది ఫోన్‌ను చార్జింగ్ పెట్టినా కూడా ఏదైనా కాల్ లేదా మెసేజ్ వస్తే చార్జింగ్ అలాగే ఉంచి దాన్ని ఉపయోగించుకుంటారు. ఇలా కూడా చేయకూడదు. ఇది అత్యంత ప్రమాదకరం. దీని వల్ల ఫోన్ అధికంగా రేడియేషన్, హీట్‌కు గురై త్వరగా పేలిపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే ఫోన్లకు కంపెనీలు ఇచ్చిన చార్జర్‌లనే ఎల్లప్పుడూ ఉపయోగించాలి. అలా కుదరకపోతే ఫోన్‌కు ఉన్న చార్జింగ్ కెపాసిటీకి సరిపోయే చార్జర్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. అలాగే ఫోన్‌ను చార్జింగ్ చేసిన అనంతరం కచ్చితంగా చార్జర్ ఉన్న స్విచ్ ను ఆఫ్ చేయాలి. ఈ విధంగా పలు సూచనలు పాటిస్తే ఫోన్లను జాగ్రత్తగా ఉపయోగించుకోవచ్చు. సురక్షితంగా ఉండవచ్చు.

# ప్రతి ఒక్కరు ఇంట్లో ఈ మూలికలను తప్పనిసరిగా నిల్వ చేసుకోవాలి.. ఎందుకంటే..?



మనకు తరచూ వచ్చే చిన్నపాటి అనారోగ్య సమస్యలకు మన ఇంట్లోనే ఉండే పలు పదార్థాలు పనిచేస్తాయి. అందుకు గాను ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే కొన్ని ఆయుర్వేద మూలికలను కూడా ఇంట్లో తయారుగా ఉంచుకుంటే ఇంకా ఎంతో ఫలితం ఉంటుంది. అలాంటి మూలికల్లో శొంఠి, పిప్పళ్లు, మిరియాలు మొదటి స్థానంలో నిలుస్తాయని చెప్పవచ్చు. ఇవి మనకు అందించే ఆరోగ్య ప్రయోజనాలు వెలకట్టలేనివని చెప్పవచ్చు. అయితే ఈ మూడింటినీ విడివిడిగా కాకుండా అన్నింటినీ చూర్ణంగా చేసి కలిపి కూడా నిల్వ చేసుకోవచ్చు. దీన్నే త్రికటు చూర్ణం అని కూడా పిలుస్తారు. ఈ మూడు మూలికలను పొడిగా చేసి కలపాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని సీసాలో నిల్వ చేయాలి. దీన్ని త్రికటు చూర్ణంగా చెబుతారు. అయితే ఈ త్రికటు చూర్ణం మనకు అనేక లాభాలను అందిస్తుంది. దీంతో పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు.

**శ్వాసకోశ సమస్యలకు..**

త్రికటు చూర్ణాన్ని మనం ఇంట్లో తయారు చేసుకోవచ్చు. లేదా సమయం లేదని భావిస్తే మనకు మార్కెట్‌లోనూ ఇది ఆయుర్వేద మందుల షాపుల్లో లభిస్తుంది. దాన్ని కూడా కొని తెచ్చి ఉపయోగించవచ్చు. కానీ వీలైతే ఇంట్లోనే సహజసిద్ధంగా దీన్ని తయారు చేసుకోవడం మంచిది. ఇక ఈ చూర్ణం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు నయం అవుతాయి. దీన్ని కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇంట్లో నిల్వ చేసుకోవాలి. త్రికటు చూర్ణం మూడు భాగాలు, ఒక భాగం వాము, యాలకులు, ఉప్పు, నేతిలో వేయించిన ఇంగువ చూర్ణం తీసుకుని అన్నింటినీ కలపాలి. అందులో కాసీ భస్మం కలపాలి. తగినంత నిమ్మరసం పోసి ఎండలో ఎండబెట్టాలి. తరువాత చూర్ణం చేసి ఉదయం, సాయంత్రం ఒక టీస్పూన్ చొప్పున సేవించాలి. కడుపునొప్పి, అగ్ని మాంద్యం, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే త్రికటు చూర్ణం, త్రిఫల చూర్ణం, తగినంత సైంధవ లవణం కలిపి రోజుకు రెండు సార్లు అరటీస్పూన్ చొప్పున తీసుకోవాలి. పొడిదగ్గు, కళ్లె దగ్గు, జలుబు తగ్గుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**జీర్ణ సమస్యలకు..**

త్రికటు చూర్ణం మూడు భాగాలు, వాము, సైంధవ లవణం, జీలకర్ర, నేతిలో వేయించిన ఇంగువ చూర్ణాలను ఒక్కొక్క భాగం వంతున కలిపి భోజనం మొదటి ముద్దలో కలిపి తింటుండాలి. దీని వల్ల కడుపునొప్పి, కడుపు ఉబ్బరం, త్రేన్పులు, విరేచనాలు తగ్గుతాయి. అన్ని రకాల జీర్ణ సమస్యలను తగ్గించుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మెరుగ్గా పనిచేస్తుంది. అలాగే రోజుకు ఒకసారి అరగ్లాస్ వేడి నీటిలో ముప్పావుక స్పూన్ త్రికటు చూర్ణం, పావు స్పూన్ జీలకర్ర చూర్ణం, ఒక టీస్పూన్ ఉప్పు కలిపి తగినంత నిమ్మరసం కలిపి తాగుతుంటే కడుపు నొప్పి, నడుం నొప్పి, ఒళ్లు నొప్పులు, మలబద్ధకం, అగ్ని మాంద్యం, అజీర్ణం, అరుచి, వికారం వంటి సమస్యలు తగ్గుతాయి.

**రక్తహీనతకు..**

రెండు గరువింద గింజల ఎత్తు త్రికటు చూర్ణాన్ని పరిశుభ్రమైన నీటిలో కలిపి వడగట్టి నాలుగైదు చుక్కల వంతున ముక్కు రంధ్రాల్లో వేసుకుంటుంటే జలుబు, ముక్కు దిబ్బడ, తలబరువు, సైనస్, కంటి సమస్యలు తగ్గుతాయి. అదేవిధంగా ఒక భాగం జాజికాయ, లవంగాల చూర్ణాలను, మూడు భాగాల త్రికటుచూర్ణం, త్రిఫల చూర్ణాలకు కలిపి ఇందులో శుద్ధ లోహ భస్మాన్ని తొమ్మిది భాగాలు కలిపి ఉంచుకుని, ఐదారు చిటికెల వంతున రోజుకు రెండు సార్లు తేనెతో కలిపి తీసుకుంటే రక్తవృద్ధి జరుగుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఇలా త్రికటు చూర్ణం మనకు ఎంతో మేలు చేస్తుంది. అయితే భస్మాలను వాడితే ఆయుర్వేద వైద్యులను సంప్రదించడం మంచిది.

# కిడ్నీ పేషెంట్స్, డయాబెటిస్ ఉన్నవాళ్లు కొబ్బరి నీళ్లు తాగవచ్చా?



కొబ్బరి నీళ్లలో ఎలక్ట్రోలైట్లు, విటమిన్లు, ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. అయితే.. మూత్రపిండాలు, మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరి నీళ్లు తాగవచ్చా? ఈ విషయంపై ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

నిపుణుల ప్రకారం.. కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, సోడియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఖనిజాలు గుండె ఆరోగ్యం, ఎముకలు, కండరాల పనితీరుతో సహా మొత్తం శరీరానికి ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు.

**కిడ్నీ స్టోన్ ట్రీట్మెంట్**


కిడ్నీ స్టోన్స్ (మూత్రపిండాల్లో రాళ్లు) ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది శరీరాన్ని హైడ్రేట్ చేసి, మూత్రాన్ని పలుచన చేసి, రాళ్లు కరగడానికి సహాయపడుతుంది. అయితే, ఇది పూర్తి చికిత్స కాదు.. డాక్టర్ సలహా ముఖ్యం. ఇది రాళ్లను కరిగించకపోయినా, వాటిని నివారించడంలో లేదా ఉన్నవి బయటకు వెళ్ళడానికి సహాయపడే ఒక సహజ పద్ధతి. కానీ పొటాషియం ఎక్కువగా ఉన్నందున, కిడ్నీ వ్యాధులు ఉన్నవారు వైద్యుడిని సంప్రదించాలి.

**రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందా?**

కొబ్బరి నీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. ఇది డయాబెటిస్‌తో సంబంధం ఉన్న హానికరమైన ప్రభావాలను తగ్గిస్తుందని చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలోని మెగ్నీషియం అదనపు ప్రయోజనాలను అందిస్తుందని వివరిస్తున్నారు. మెగ్నీషియం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని అంటున్నారు

కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. అయితే, మూత్రపిండాల వైఫల్యం ఉన్నవారు, పొటాషియం తీసుకోవడం తగ్గించుకోవాల్సిన వారు దీనిని తాగకుండా ఉండాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. అయితే, డయాబెటిస్ ఉన్నవారు తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు శరీరంలో కనిపించే సంకేతాలు ఇవే.!



అధిక కొలెస్ట్రాల్ అనేది చాలా సాధారణమైన ఆరోగ్య సమస్యలలో ఒకటి. ఈ సమస్య అనేక ఇతర తీవ్రమైన వ్యాధులకు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు, మనం వాటిని ముందుగానే గమనించలేము. దీనివల్ల గుండె సమస్యలు సహా అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు అంటున్నారు. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి కారణాలు, లక్షణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**కొలెస్ట్రాల్ అంటే ఏమిటి?**

కొలెస్ట్రాల్ అనేది రక్తంలో ఉండే మైనపు లాంటి పదార్థం. మన శరీరాలకు కొలెస్ట్రాల్ అవసరం. కణాల నిర్మాణం, విటమిన్ డి, హార్మోన్ల ఉత్పత్తిలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని నిపుణులు అంటున్నారు. అయితే, కొలెస్ట్రాల్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉంటే, అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

సాధారణంగా, శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్. అధిక స్థాయిలో చెడు కొలెస్ట్రాల్ ధమనులలో ఫలకాలు ఏర్పడటానికి కారణమవుతుందని, ఇది గుండె జబ్బులు, స్ట్రోక్‌కు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు. అయితే.. మంచి కొలెస్ట్రాల్ గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



# శ్రీలంకతో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్

## భారత మహిళల జట్టును ప్రకటించిన బీసీసీఐ
## కెప్టెన్‌గా వ్యవహరించనున్న హర్మన్‌ప్రీత్ కౌర్
## స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు

శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ మంగళవారం (డిసెంబర్ 9) ప్రకటించింది. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. నవంబర్ 2న జరిగిన ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది ఆటగాళు ్ళ దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవడానికి, తమను తాము రిఫ్రెష్ చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. ఇప్పుడు, శ్రీలంక జట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారతదేశాన్ని సందర్శిస్తున్నందున జట్టు విరామం త్వరలో ముగుస్తుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైన చాలా మంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. అయితే, అత్యంత ప్రముఖమైన పేరు స్మృతి మంధాన. మంధాన ఇటీవల తన వివాహాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది. నవంబర్ 23న పలాష్ ముచ్చల్‌ను వివాహం చేసుకోవాల్సి ఉంది. కానీ ఆ రోజు అది వాయిదా పడింది. ఆపై రెండు వారాల తర్వాత, మంధాన తన వివాహాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఫలితంగా, ఈ పెద్ద వ్యక్తిగత ఎదురుదెబ్బ తర్వాత మంధాన వెంటనే మైదానంలోకి తిరిగి వస్తుందా లేదా విరామం తీసుకుంటుందా అనే దానిపై దృష్టి కేంద్రీకరించబడింది. అయితే, టీం ఇండియా వైస్-కెప్టెన్ తాను తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేసింది. సిరీస్ వివరాలు: భారత్, శ్రీలంక మహిళల జట్ల మధ్య మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ డిసెంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 30న ముగుస్తుంది. వేదికలు: విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. జట్టు ఎంపిక: ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు. కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ జట్టులో చోటు దక్కించుకున్నారు.

భారత మహిళల టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.

# టీమిండియా కాంబినేషన్‌పై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు



సౌతాఫ్రికాతో టీమిండియా బరిలోకి దిగే కాంబినేషన్‌పై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 ప్రపంచకప్ 2026 కావాల్సిన కాంబినేషన్‌ను ఈ సిరీస్‌తో సెట్ చేసుకోవాలని సూచించాడు. ఈ సిరీస్‌లో భారత్ విజయం సాధించాలంటే ఐదుగురి ఆటగాళ్లను తప్పకుండా తుది జట్టులో ఆడించాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. 'శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో సంజూ శాంసన్ మూడో స్థానంలో ఆడుతాడా? లేదా? అనేది సందేహంగా మారింది. ఫస్ట్ డౌన్‌లో సూర్య లేదా తిలక్ వర్మను ఆడించవచ్చు. సంజూను మూడో స్థానంలో ఆడించాలి. కానీ శుభ్‌మన్ గిల్ రాకతో అతనికి అవకాశాలు సన్నగిల్లాయి. గతంలో ఓపెనర్ కమ్ కీపర్‌గా రాణించి సత్తా చాటిన సంజూకు జట్టులో చోటు లేని పరిస్థితి నెలకొంది. ఓపెనర్‌గా స్పెషలిస్ట్ బ్యాటర్ అయిన గిల్ ఎంట్రీతో.. మిడిలార్డర్‌లో ఆడే వికెట్ కీపర్ కమ్ ఫినిషర్ భారత జట్టుకు అవసరం ఉంది. ఈ సిరీస్ భారత బ్యాటర్ల పాత్రపై మేనేజ్‌మెంట్ స్పష్టతతో ఉంటుందని ఆశిస్తున్నా. భారత బ్యాటింగ్ లైనప్‌కు తగ్గట్లుగానే సౌతాఫ్రికా ఆడనుంది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ గెలవగల సత్తా సౌతాఫ్రికాకు ఉందో లేదో ఈ సిరీస్‌తో తేలనుంది. అందుకే ఈ సిరీస్ కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సౌతాఫ్రికా జట్టులో ప్రమాదకరమైన ఆటగాళ్లు ఎవరూ లేరు. కుల్దీప్, వరుణ్, బుమ్రా వంటి బౌలర్లు ఆ జట్టులో కనిపించడం లేదు. భారత్‌కు కూడా ఇది కీలకమైన సిరీస్. టీమ్‌కాంబినేషన్‌ను ఎంచుకోవాలి. ఇప్పటికే చాలా ప్రయోగాలు చేశారు. టీ20 జట్టులో స్థిరత్వం కీలకం. అర్ష్‌దీప్ సింగ్‌ను టీ20 జట్టులో కొనసాగిస్తారా? లేదా? అనేది కూడా తేల్చుకోవాలి. నా అభిప్రాయం ప్రకారం అతన్ని జట్టులో ఆడించాలి. వరుణ్, కుల్దీప్ యాదవ్ ఇద్దర్నీ ఆడించగలమో లేదో చూసుకోవాలి. మంచు ప్రభావం ఉంటే మూడో పేసర్‌ను తీసుకోవాలి. లేదంటే బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యాలు ఆడాలి. ఈ బౌలింగ్ దాడికి ప్రత్యర్థిని ఆలౌట్ చేయగల సామర్థ్యం ఉంది. ఈ బౌలర్లతో ఎంత స్కోర్‌నైనా కాపాడుకోవచ్చు. తొలి మ్యాచ్‌లో ఈ బౌలింగ్ లైనప్‌ను చూడాలని అనుకుంటున్నా. టీ20 ప్రపంచకప్ ముందు వరుణ్ చక్రవర్తి హిడెన్ టాలెంట్‌ను బయటపెట్టవద్దు. ప్రపంచకప్‌లోనే అతని అసలు అస్త్రాన్ని వాడాలి.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# భారత్ రికార్డు విజయం

## హార్దిక్ ఆల్‌రౌండ్ షో.. బౌలర్ల సమష్టి ప్రదర్శనతో సఫారీలు కుదేలు

కటక్ : సొంతగడ్డపై వచ్చే ఏడాది జరుగబోయే టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో ఉన్న భారత జట్టు.. మెగా టోర్నీ ప్రయాణాన్ని ఘనవిజయంతో ఆరంభించింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా మంగళవారం కటక్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా.. 101 పరుగుల భారీ తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుచేసి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. బ్యాట్‌తో టాపార్డర్ నిరాశపరిచినా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' హార్దిక్ పాండ్యా (28 బంతుల్లో 59 నాటౌట్, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టాడు. అతడి మెరుపులతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 175/6 స్కోరు చేసింది. ఛేదనలో దక్షిణాఫ్రికా.. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో 12.3 ఓవర్లలో 74 రన్స్‌కే తోకముడిచింది. అర్ష్‌దీప్, బుమ్రా, వరుణ్, అక్షర్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇరుజట్ల మధ్య రెండో టీ20 ఈనెల 11న ముల్లాన్‌పూర్‌లో జరుగుతుంది.



### హార్దిక్ ధనాధన్

48/3. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ పవర్ ప్లేలో చేసిన స్కోరిది. టెస్టు, వన్డే సారథి శుభ్‌మన్ గిల్ (4), టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12)తో పాటు స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ (17) తీవ్రంగా నిరాశపరిచారు. ఎంగిడి వరుస ఓవర్లలో షాకులివ్వడంతో టీమ్‌ఇండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఈ దశలో హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ (26), అక్షర్ (23) కలిసి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 30 రన్స్ జోడించినా వేగంగా ఆడలేకపోయారు. అయితే 12వ ఓవర్లో తిలక్ ఔట్ అవడంతో క్రీజులోకి వచ్చిన హార్దిక్.. ఆరంభం నుంచే సఫారీ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మహారాజ్ బౌలింగ్‌లో రెండు భారీ సిక్సర్లు బాదిన అతడు.. నోకియా బౌలింగ్‌లో రెండు బౌండరీలు కొట్టాడు. అక్షర్ నిష్క్రమించినా ఆఖర్లో దూబె (11), జితేశ్ శర్మ (10లి)తో కలిసి భారత్‌కు భారీ స్కోరునందించాడు. సిపమ్లు ఓవర్లో అతడు 18 పరుగులు రాబట్టగా నోకియా ఆఖరి ఓవర్లోనూ 12 రన్స్ వచ్చాయి.



### పెవిలియన్‌కు సఫారీల క్యూ

ఛేదనలో తొలి ఓవర్లోనే డికాక్ వికెట్ కోల్పోయిన సఫారీలు.. ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. అర్ష్‌దీప్ వరుస ఓవర్లలో డికాక్, స్టబ్స్‌ను ఔట్ చేసి సౌతాఫ్రికా వికెట్ల పతనాన్ని మొదలెట్టగా స్పిన్నర్లు అక్షర్ (2/7), వరుణ్ (2/19) రాకతో సఫారీ బ్యాటర్ల పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఆరో ఓవర్లో బంతినందుకున్న అక్షర్.. తొలి బంతికే సఫారీ సారథి మార్క్మ్ (14)ను బౌల్డ్ చేశాడు. మరుసటి ఓవర్లో మిల్లర్ (1)ను హార్దిక్ బోల్తా కొట్టించగా వరుణ్.. ఫెరీరా (5)ను పెవిలియన్‌కు పంపాడు. యాన్సెన్ (12)ను వరుణ్ పదో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేయగా బుమ్రా ఒకే ఓవర్లో బ్రెవిస్ (22), మహారాజ్‌ను ఔట్ చేసి సఫారీల ఓటమిని ఖరారుచేశాడు. దూబే 13వ ఓవర్లో సిపమ్లు (2)ను ఔట్ చేసి లాంఛనాన్ని పూర్తిచేశాడు.

ఈ మ్యాచ్‌లో బ్రెవిస్ వికెట్ తీయడం ద్వారా టీ20ల్లో వంద వికెట్ల ఘనతను పూర్తిచేసిన బుమ్రా.. భారత్ తరఫున మూడు ఫార్మాట్లలోనూ 100 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు.

టీ20ల్లో దక్షిణాఫ్రికాకు ఇదే అత్యల్ప స్కోరు.

### సంక్షిప్త స్కోర్లు

భారత్: 20 ఓవర్లలో 175/6 (హార్దిక్ 59లి, తిలక్ 26, ఎంగిడి 3/31, సిపమ్లు 2/38)

దక్షిణాఫ్రికా: 12.3 ఓవర్లలో 74 ఆలౌట్ (బ్రెవిస్ 22, స్టబ్స్ 14, అక్షర్ 2/7, అర్ష్‌దీప్ 2/14)

# మీడియాపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా..!



హార్దిక్ పాండ్యా గర్ల్‌ఫ్రెండ్ అయిన మహికా శర్మ.. ముంబై లోని భద్ర నుంచి..మెట్లు దిగుతూ బయటకు వస్తుండగా అక్కడ ఉన్న ఫోటోగ్రాఫర్లు.. అసౌకర్యంగా వీడియోలు తీశారు. ఆ వీడియోలు చూసిన.. హార్దిక్ చాలా బాధపడ్డారు. తాను కెమెరాలకు అ ల ఎ ా ట ం పడిపోయానని..కానీ ఓ మహిళను అలా అసభ్యంగా చిత్రీకరించడం సరైంది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై హార్దిక్ తన అభిప్రాయాన్ని ఇంస్టాగ్రామ్.. ద్వారా పంచుకున్నారు. ప్రజల్లో ఉన్నవారిని మీడియా ప్రశ్నించడం. .ఫోటోలు తీయడం సహజమే అని చెప్పారు. కానీ లైమ్‌లైట్ కోసం ఒక మహిళ గౌరవాన్ని దెబ్బతీయడం.. తాను అస్సలు ఒప్పుకోనని అన్నారు. ప్రతి మహిళకు గౌరవం.. వ్యక్తిగత స్పేస్.. ఉండాల్సిందేనని ఆయన గట్టిగా చెప్పారు. హార్దిక్..మహీకా ప్రేమను 2025 అక్టోబర్‌లో అధికారికంగా ప్రకటించారు. అంతకుముందే సోషల్ మీడియాలో వాళ్ల ట్రావెల్ ఫోటోలు, కామెంట్లు చూసి అభిమానులు అనుమానం వ్యక్తం చేశారు. తర్వాత హార్దిక్ తన పుట్టినరోజు ముందు బీచ్ ట్రిప్..పూజ ఫోటోలతో సంబంధాన్ని ఖరారు చేశారు. మహీకా శర్మ 24 ఏళ్ల.. యువ మోడల్. ఆమె యోగా ట్రైనర్‌గా కూడా పనిచేస్తోంది. ఫ్యాషన్ డిజైనర్లతో పని చేసింది. ఎకనామిక్స్, ఫైనాన్స్‌లో చదువుకుని డిగ్రీ కూడా పొందింది. వీరిద్దరి ప్రేమకు అభిమానులు సోషల్ మీడియాలో మంచి మద్దతు ఇస్తున్నారు. ఇటీవల మహీకా చేతికి పెద్ద ఉంగరం కనిపించడంతో నిశ్చితార్థం వార్తలు కూడా వినిపించాయి. అయితే తాను కేవలం ఆభరణాలు ఇష్టపడతానని ఆమె నవ్వుతూ ఆ వార్తలకు చెక్ పెట్టింది.

# ఐపీఎల్ వేలం కోసం ఎంపికైన 350 మంది ఆటగాళ్ళు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్ కోసం జరిగే మినీ వేలంలో మొత్తం 350 మంది ఆటగాళ్లను షార్ట్‌లిస్ట్ చేశారు. బీసీసీఐ వారి జాబితాను విడుదల చేసింది. ఇందులో 16 మంది క్యాప్డ్ భారతీయ ఆటగాళ్ళు, 96 మంది క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. 224 మంది అన్‌క్యాప్డ్ భారతీయ ఆటగాళ్లు. 14 మంది అన్‌క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. మొదటి సెట్‌లో కామెరూన్ గ్రీన్, సర్ఫరాజ్ ఖాన్, డేవిడ్ మిల్లర్, పృథ్వీ షా వంటి పెద్ద ఆటగాళ్లు ఉంటారు. బేస్ ధరను పరిశీలిస్తే, మొత్తం 350 మంది ఆటగాళ్లు 8 వేర్వేరు కేటగిరీల్లో ఉన్నారు. అత్యధిక బేస్ ధర రూ. 2 కోట్లు, ఇందులో 40 మంది ఆటగాళ్లు ఉన్నారు. అత్యల్ప బేస్ ధర రూ. 30 లక్షలు, ఇందులో అత్యధికంగా 227 మంది ఆటగాళ్లు ఉన్నారు.ఐపీఎల్ 2026 వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరుగుతుంది. వేలం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుంది.

# నాకు ప్రశాంతత అంటే అది కాదు!

## స్మృతి మంధాన ఆసక్తికర పోస్టు

టీమ్‌ఇండియా క్రికెటర్ స్మృతి మంధాన పెళ్లి రద్దు చేసుకున్న మరుసటిరోజే ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఈ పోస్టుకు ఆసక్తికరమైన క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో ఈ క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తోంది.పలాశ్ ముచ్చల్‌తో వెడ్డింగ్ క్యాన్సిల్ చేసుకుంటున్నట్లు అదివారం ప్రకటన చేసిన మంధాన, మరుసటి రోజే సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేసింది. అయితే ఈ పోస్ట్ ప్రమోషన్‌కు సంబంధించింది. ఓ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్న ఆమె ఎండార్స్‌మెంట్‌కు సంబంధించిన వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్‌కు "నాకు ప్రశాంతత అంటే మౌనం కాదు, నియంత్రణ" అంటూ రాసుకొచ్చింది. దీంతో ఈ క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తుంది. ఆమె లైఫ్‌లో ప్రస్తుత పరిస్థితిని ఉద్దేశించే ఇలా రాసిందంటూ ఫ్యాన్స్ అంటున్నారు. అలాగే జరిగింది మర్చిపోయి, ముందుకు సాగుతూ కెరీర్‌లో ఇంకెంతో సాధించాలంటూ కామెంట్ చేస్తున్నారు.అయితే మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్‌తో తన వివాహం రద్దు చేసుకున్నట్లు రీసెంట్‌గా మంధాన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది. "గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నేను మాట్లాడటం ముఖ్యమని భావిస్తున్నా. నా గురించి అన్నీ గోప్యంగా ఉండాలని భావించే వ్యక్తిని నేను. కానీ, వివాహం రద్దయిందని స్పష్టం చేయాలనుకుంటున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ము-ుగిస్తారని భావిస్తున్నా. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించి ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని కోరుతున్నా. భారత్ తరఫున మరిన్ని మ్యాచ్‌లు ఆడి ట్రోఫీలు గెలిచేలా కృషి చేస్తా. మీ అందరి మద్దతుకు ధన్యవాదాలు. ముందుకు సాగవలసిన సమయం ఇది" అని మంధాన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో రాసుకొచ్చింది. "నేను జీవితంలో ముందుకు వెళ్లాలని నిశ్చయించుకున్నాను. ఆధారాల్లేని వదంతులను ఈజీగా నమ్మకూడదని కోరుతున్నా. ఇది నా జీవితంలో అత్యంత కష్టసమయం. ఆధారాల్లేని ఈ వదంతులు వ్యాప్తి చేసేముందు ముందు ఒక్కసారి ఆలోచించాలి. ఇలాంటి అంశాల్లో మన మాటలు అవతలి వ్యక్తిని బాధిస్తాయనే విషయాన్ని గుర్తించి అర్థం చేసుకోవాలి. నా ప్రతిష్ఠకు భంగం కలిగించే, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై మా లీగల్ టీమ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ కష్ట సమయంలో నాకు అండగా నిలిచినవారికి ధన్యవాదాలు" అని పలాశ్ మచ్చల్ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు.



కాగా, ఈ ఇద్దరి పెళ్లి గతనెల 23న జరగాల్సింది. కానీ, ఆ రోజు మంధాన తండ్రి శ్రీనివాస్ ఆనారోగ్యానికి గురవ్వడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత స్మృతిని కించపరుస్తూ పలాశ్ ఇంకో అమ్మాయితో చనువుగా చాటింగ్ చేశాడని ఆరోపిస్తూ కొన్ని స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. దీనిపై ఇరు కుటుంబాలు స్పందించలేదు. అనంతరం తమ పెళ్లి రద్దు చేసుకున్నట్లు మంధాన-పలాశ్ వేర్వేరుగా ప్రకటన విడుదల చేశారు.

# కథతో వస్తే సినిమాతో వెళ్లొచ్చు



**పరిశ్రమకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తాం**
**ఫ్యూచర్ సిటీలో స్టూడియోల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం**
**ఇరవై నాలుగు విభాగాల్లో స్థానికులకు శిక్షణ ఇవ్వాలి**
**సినీ ప్రముఖులతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**



తెలంగాణలో సినీ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేవలం కథతో వస్తే చాలు, సినిమాను పూర్తి చేసుకుని వెళ్లేలా అన్ని హంగులూ సమకూరుస్తామని ఆయన పరిశ్రమ వర్గాలకు భరోసా ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ వేదికగా మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు టాలీవుడ్, బాలీవుడ్ సినీ ప్రముఖులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తే ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మానవ వనరులను తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీలో ఇప్పటికే స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఇరవై నాలుగు విభాగాల్లో స్థానిక యువతకు ఈ యూనివర్సిటీ ద్వారా శిక్షణ ఇప్పించే అంశాన్ని పరిశీలించాలని ఆయన సినీ పెద్దలకు సూచించారు. దీనివల్ల పరిశ్రమకు నైపుణ్యం కలిగిన సిబ్బంది దొరకడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో సినీ రంగం విస్తరణకు, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సినిమాలు నిర్మించేందుకు తమ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటీమణులు జెనీలియా, అక్కినేని అమల తదితర సినీ ప్రముఖులు పాల్గొన్నారు.



## అఖండ 2 విడుదలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో అఖండ 2 ఒకటి. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ సినిమా విడుదల కోసం నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ హీరో డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ మూవీని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇందులో బాలయ్య నట విశ్వరూపం చూపించనున్నారని ముందు నుంచి పోస్టర్స్, టీజర్ పై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. డిసెంబర్ 5న ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. అప్పటికే బాలయ్యతోపాటు చిత్రయూనిట్ సైతం జోరుగా ప్రమోషన్స్ నిర్వహించారు. కానీ చివరి క్షణంలో ఈ సినిమా విడుదలను వాయిదా వేశారు. ఫైనాన్షియల్ వివాదాల కారణంగా ఈ సినిమా రిలీజ్ అగిపోయింది. 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ నుంచి తమకు రావాల్సిన రూ. 28 కోట్ల బకాయిని చెల్లించేవరకు అఖండ 2 సినిమాను నిలిపివేయాలని బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈరోస్ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఈరోస్ వాదనలతో ఏకీభవించిన కోర్టు అఖండ2 సినిమాపై స్టే విధించింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ఫైనాన్షియల్ సమస్యలు అన్ని క్లియర్ అయ్యాయి. దీంతో అఖండ 2 సినిమా విడుదలకు మద్రాసు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారట మేకర్స్. ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం అఖండ 2 చిత్రాన్ని డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. రెండు తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 11న రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల పై అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది . ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు.

## నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్ కి రెడీ



శర్వానంద్ 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్ కి రెడీ అయ్యింది. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాని అనిల్ సుంకర నిర్మించారు. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలు. ఈ సినిమా రిలీజ్ టైం లాక్ చేశారు. ఈ సంక్రాంతికి జనవరి 14న సినిమా విడుదల కానుంది. ప్రీమియర్ షో సమయం – సాయంత్రం 5:49. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారుజామున షోలతో ప్రారంభమవుతాయి. ఈ సినిమా సాయంత్రం రిలీజ్ ని ఎంచుకుంది శర్వానంద్ నటించిన శతమానం భవతి, ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాలు జనవరి 14న విడుదలయ్యాయి. ఆరకంగా ఈ సినిమాకి పాజిటివ్ సెంటిమెంట్ వుంది. ఈ పండుగకి చాలా పోటీ వుంది. పండగ చివర్లో సినిమాకు కాస్త పోటీ తగ్గుతుంది, సెలవలు కూడా మిగిలే ఉంటాయనే ఆలోచనలో వుంది టీమ్. అందుకే సాయంత్రం ఆటలతో సినిమా మొదలుపెడుతున్నారు. రామ్ అబ్బరాజు మంచి ఫ్యామిలీ టచ్ వున్న సినిమాలు తీసే దర్శకుడు. సామజవరగమన చిత్రానికి పని చేసిన నందు భాను ఈ టీమ్ లోనూ ఉన్నారు. ఇది పక్కగా పండగకి రావాల్సిన సినిమా అని దర్శక నిర్మాతల నమ్మకం. అందుకే ఇంతపోటీలోనూ కూడా వదులుతున్నారు.

## 'మోగ్లీ' సినిమా దర్శకుడికి అండగా సాయి ధరం తేజ్





బాలకృష్ణ 'అఖండ 2' అనుకున్న టైమ్ రిలీజ్ అయి ఉంటే ఈ వారం దాదాపు 15 కొత్త సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యేవి. అయితే అఖండ 2 మూవీ అనూహ్యంగా వాయిదా పడడం, రిలీజ్ డేట్ పై ఇంకా క్లారిటీ రాకపోవడంతో ఈ వారం సినిమాల రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. ఒకవేళ 'అఖండ 2' డిసెంబరు 12న బాక్సాఫీసు ముందుకు వస్తే.. ఆ రోజు విడుదలయ్యేందుకు సిద్ధమైన పలు సినిమాలు వాయిదా పడే అవకాశాలున్నాయి. అందులో సుమ కుమారుడు రోషన్ హీరోగా నటించిన మోగ్లీ కూడా ఉంది. కలర్ ఫొటోతో జాతీయ అవార్డు అందుకున్న సందీప్ రాజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. చాలా రోజులుగా కష్టపడి తెరకెక్కించిన మోగ్లీ సినిమా వాయిదా పడే అవకాశాలుండడంతో ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. 'సినిమాపై ఎంతో ప్యాషన్ ఉన్న వ్యక్తులు ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. కలర్ ఫొటో, మోగ్లీ ఈ ఈ రెండు సినిమాలకు సంబంధించి రెండు కామన్ పాయింట్స్ ఏంటంటే.. 1. అంతా సవ్యంగానే జరుగుతోందని అనుకుంటే.. విడుదల విషయంలో దురదృష్టం ఎదురవడం. 2. నేను. నాదే 'బ్యాడ్‌లక్' అనుకుంటున్నా.. 'డైరెక్టెడ్ బై సందీప్‌రాజ్' అని సిల్వర్ స్క్రీన్ పై నా పేరు చూసుకోవాలన్న కల రోజు రోజుకూ కష్టతరమవుతోంది. . రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, డీవోపీ మారుతి, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ.. ఇలా అంకిత భావం ఉన్న ఎంతోమంది కష్టంతో 'మోగ్లీ' రూపొందింది. వారి కోసమైనా ఈ సినిమా విషయంలో మంచి జరగాలని ఆశిస్తున్నా' అని తన ఆవేదనకు అక్షర రూపమిచ్చారు సందీప్ రాజ్. కాగా సందీప్ ట్వీట్‌పై మెగా హీరో సాయి దుర్గాతేజ్‌స్పందించారు. 'డియర్ సందీప్.. మీ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఊహించని విధంగా దక్కుతుంది. ధైర్యంగా ఉండండి. మీ విషయంలో మీరు గర్వపడండి. చివరకు సినిమా గెలుస్తుంది' అని సందీప్ కు భరోసా ఇచ్చాడు సాయి దుర్గాతేజ్. ఇక బేబీ నిర్మాత ఎస్కేఎన్ స్పందిస్తూ.. 'డియర్ సందీప్.. జాతీయ అవార్డు చిత్రం 'కలర్ ఫోటో'లో మీరు ఒక భాగం. ఈ అడ్డంకులన్నీ తాత్కాలికం. దిగులు పడొద్దు. మీ కష్టాన్ని ప్రేక్షకులు గుర్తిస్తారు, మద్దతు ఇస్తారు. ఆల్ ది బెస్ట్' అని విషెస్ చెప్పారు.

## ఉస్తాద్' పాటలపై ఫ్యాన్స్ ఆసక్తి

పవన్ కల్యాణ్ తో దేవిశ్రీ ప్రసాద్ కాంబో ఎప్పుడూ మిస్‌ఫైర్ కాలేదు. 'జల్సా' పాటలన్నీ సూపర్ హిట్టే. 'గబ్బర్ సింగ్' అయితే.. ఇక చెప్పాల్సిన పనిలేదు. 'సర్దార్ గబ్బర్ సింగ్' సినిమా ఫ్లాప్ అయినా, ఆల్బమ్ మాత్రం నిరుత్సాహ పరచలేదు. ఇప్పుడు మరోసారి వీరి కాంబోని చూసే ఛాన్స్ దక్కింది. 'ఉస్తాద్ భగత్‌సింగ్' తో. హరిష్ శంకర్‌కు మ్యూజిక్ విషయంలో మంచి టేస్ట్ వుంది. తన సినిమాల్లో పాటలన్నీ బాగుంటాయి. పైగా డీఎస్‌పీతో మంచి రాపో ఉంది. అందుకే 'ఉస్తాద్' లో పాటలెలా ఉంటాయో అని ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఉస్తాద్ నుంచి ఫస్ట్ సింగిల్ గా 'దేఖ్‌లేంగే' రాబోతోంది. ఈరోజు ప్రోమో వదిలారు. 'స్టెప్పేస్తే భూకంపం' అనే హుక్ లైన్ తో ప్రోమో వదిలారు. ఆ కాసేపటి ప్రోమోకే పవన్ ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. పవన్ లుక్, గ్రేస్, డ్రస్సింగ్ ఇవన్నీ ఫ్యాన్స్‌కి బాగా నచ్చేశాయి. పవన్ పై తన అభిమానాన్ని దేవిశ్రీ మరోసారి ఈ సినిమాతో చాటుకోబోతున్నాడని అనిపిస్తోంది. ఈమధ్య ఓ ఇంటర్వ్యూలో కూడా -ఉస్తాద్ ఆల్బమ్ గురించి ప్రస్తావించాడు దేవిశ్రీ. ఈ సినిమాలో పాటలు అదిరిపోయాయని, తాను ఓ పాట చూశానని, వన్స్ మోర్ అనాలనిపించేలా ఈ పాటన్ని డిజైన్ చేశారని, పవన్ కూడా చాలా కాలం తరవాత స్టెప్పులేయాలన్న ఉత్సాహం చూపించారని చెప్పుకొచ్చాడు దేవి. బహుశా.. ఈ పాటలోనే పవన్ శ్రద్ధగా స్టెప్పులేశారేమో అనిపిస్తోంది. సాధారణంగా ఆల్బమ్ లోని ది బెస్ట్ సాంగ్ నే ఫస్ట్ సింగిల్ గా వదులుతుంటారు. ఈ ఆల్బమ్ లోని బెస్ట్ సాంగ్ కూడా ఇదే అనిపిస్తోంది. ఈనెల 13న పూర్తి పాట బయటకు రాబోతోంది. ఆ రోజు హైదరాబాద్ లో ఓ ఈవెంట్ నిర్వహించే ఛాన్స్ వుంది. మార్చిలో -ఉస్తాద్‌ని రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారు నిర్మాతలు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నా బెల్టు షాపులు



- **ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపిన నకిలీ మద్యం తయారీ ఘటన మరవక మునుపే మళ్లీ గ్రామాల్లో యథేచ్ఛగా మద్యం విక్రయాలు..**

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :** అన్నమయ్య జిల్లా :-: గుక్కెడు నీళ్లు దొరకని గ్రామాలు ఉన్నాయేమో కానీ బెల్టు షాపులు లేని గ్రామాలు లేవు. గ్రామాల్లోని బెల్టుషాపుల్లో యథేచ్ఛగా మద్యం అమ్మకాలు బహిరంగంగానే సాగుతున్నాయి. పల్లెల్లో మద్యం ఏరులైపారుతోంది. వైన్ షాపులకు దీటుగా గ్రామాల్లో కిరాణా షాపులు పర్మిట్‌రూమ్‌లు, బార్‌లను తలపిస్తున్నాయి. పల్లెలు, పట్నాలు తేడా లేకుండా విచ్చలవిడిగా బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు సాగుతున్నాయి. అధికారిక దుకాణాల కంటే బెల్టుషాపుల్లోనే అమ్మకాలు ఎక్కువగా సాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులకు మాత్రం బెల్టు దుకాణాలు కనిపించటం లేదు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కళ్ళకు కట్టినట్టు కనిపిస్తోంది. గ్రామాల్లో బెల్టు దుకాణాల అమ్మకాలే ఎక్కువ. మద్యం దుకాణదారులు కూడా వీటిని ప్రోత్సాహిస్తూనే అమ్మకాలు పెంచుకుంటున్నారు. వీటికి అనుమతులు లేకున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోరు. ప్రభుత్వానికి మద్యం విక్రయాల ద్వారా ఆదాయం రావాలన్నా, అధికారులకు ముడుపులు అందాలన్న ఆలోచనతో బెల్టు దుకాణాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. సిండికేట్ కాకపోయినా బెల్టు దుకాణదారులు మాత్రం అదనపు వసూళ్ల దందా కొనసాగిస్తున్నారు. క్వార్టర్‌కు రూ.20, ఫుల్‌బాటిల్‌కు రూ.80 వరకు దోచుకుంటూ దండుకుంటున్నారు. వాహనాల తనిఖీ, నగదు రవాణాపై దృష్టి సారిస్తున్న అధికారులు బెల్టు దుకాణాలకు మద్యం సరఫరాపై ఎందుకు ఫోకస్ పెట్టడం లేదో అర్థం కావడం లేదు. పల్లెల్లో బెల్టు దుకాణాలు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగిస్తున్నా కనీసం ఆ ఆ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో అధికారుల ఉదాసీనతకు అద్దం పడుతోందని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్టు షాప్‌లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు పెడుతోందని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### బెల్టు షాపుల వారు అదనంగా..

బెల్టు షాపుల వాళ్లు అదనంగా మరో రూ.20 పెంచి కస్టమర్లకు విక్రయిస్తున్నారు. విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్ట్ షాపు నిర్వాహకులు ఎవరికి నచ్చిన విధంగా వారు ధర నిర్ణయించుకొని క్వార్టర్ పై 30/-రూ. లు, హాఫ్ పై 60/- రూ. లు ఫుల్ పై కనీసం 120/- రూ. లు బీర్ పై 50/-రూ.లు అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్ షాప్ లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు వెలవటంలో ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి. పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అధిక ధరలే కాకుండా ఖాతా బుక్ పెట్టి వడ్డీ వసూలు కూడా చేస్తున్నారని వారి గ్రామస్తులు వాపోతున్నారు. దీని వలన అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. తాజాగా తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని పెద్ద తిప్ప సముద్రం మండల కేంద్రమైన స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పరమేశ్వర్ నాయక్ తొలి రోజే తన పంజా విసిరారు. గ్రామస్తులిచ్చిన సమాచార మేరకు ఆయన సిబ్బందితో రంగసముద్రం గ్రామానికెళ్లి బెల్టు షాపు లో సోదాలు నిర్వహించి 180 మందు బాటిళ్లను స్వాధీనపరుచుకున్నారు.

### సివిల్ పోలీసులకు దొరికే మద్యం - ఎక్సజ్ పోలీసులకు ఎందుకు దొరకదు..

సివిల్ పోలీసులకు దొరికే మద్యం ఎక్సజ్ పోలీసులకు ఎందుకు దొరకదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బెల్టుషాపుల నుంచి ఎస్సైజ్ పోలీసులకు భారీగానే ముడుపులు అందుతున్నాయని అందుకనే ఆ శాఖ పోలీస్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని 3 నెలలకు ముందు రాష్ట్రాన్ని కుదిపేసిన నకిలీ మద్యం తయారీ వ్యవహారం ఈ నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రంలో వెలుగు చూసింది. ములకలచెరువులో నకిలీ మద్యం తయారీనీ సివిల్ పోలీసుల సహకారంతో ఎక్సైజ్ శాఖ అధికారులు గుట్టు రట్టు చేసిన విషయం తెలిసిందే. ఈ భారీ డంప్ బయటపడుతుందని గ్రహించి మూల కారకులైన సూత్ర, పాత్రధారులు దాసరపల్లి జయచంద్రారెడ్డి ఆయన బావమరిది గిరిధర్ రెడ్డి దేశాన్ని విడిచి పారిపోయారు. అప్పటి నుంచి ఇప్పటివరకు వారి జాడ తెలియడం లేదు. పోలీసులేమో వారిపై నిఘా ఉంచారు. కానీ వాళ్ళు విదేశాల్లో ఉన్నట్టు తెలుస్తోంది. కానీ భారత్ కు రప్పించే ప్రయత్నం చేయటం లేదు. సామాన్యులపై కొరడా విధించే అధికారులు అలాంటి వారిని ఎందుకు శిక్షించలేదనే వాదన వినిపిస్తోంది. రాష్ట్రానే కుదిపేసిన ఘటన మర్చిపోక ముందే మళ్లీ గ్రామాల్లో మద్యం విక్రయాలు పంజా విసురుతున్నాయి. పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చుపెట్టి వాళ్ల జీవితాలతో చలగాటమాడు తున్నాయి. తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని బి. కొత్తకోట, పిటియం, ములకలచేరువు, తంబల్లపల్లి, పెద్దమండ్యం, కురబలకోట లలోని 6 మండలాల్లో అన్ని పల్లెల్లో బెల్టు షాపులు నిర్వహణ 3 పూవులు 6 కాయలు లాగా కొనసాగుతున్న బెల్టుషాపుల యజమానుల దగ్గర నుంచి ఎక్సైజ్ అధికారులు, డబ్బుల వసూలుకు పాల్పడుతూ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నిబంధనల ప్రకారం ఎక్కడ కూడా బెల్టుషాపును నిర్వహించకూడదు. అయితే ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నా కింది స్థాయి సిబ్బంది మాత్రం నెలనెలా మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు కాకుండా గతంలో జిల్లాలో పోలీస్ శాఖ ప్రతి గ్రామంలో ఎన్ని బెల్టు షాపులు ఉన్నాయో గుర్తించింది. అయితే మండలాల్లో అధికారులు కూడా నెలవారీగా మామూళ్ళు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగానే వ్యక్తమవుతున్నాయి. ఇలా కొన్ని మండలాల్లో నెలకు లక్షకుపైగా బెల్టుషాపుల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. తంబల్లపల్లి నియోజకవర్గంలో ఎక్సైజ్ అధికారులు భారీఎత్తున వసూలు చేస్తున్నారనే వాదన గట్టిగా వినిపిస్తోంది..

### నిద్రావస్థలో అబ్కారీశాఖ..

తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీ శాఖ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించు కోవడం లేదనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మూడు నెలలకు ముందు మద్యం కల్తీ వ్యాపారం భారీగా జరిగినట్టు ఆరోపణలున్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదముంది. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వైన్ షాపులు, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అబ్కారీశాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే బహిరంగ ప్రచారం జరుగుతోంది. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్టు షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా మండల గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

# తనలోని ఔదార్యాన్ని చాటిన ములకలచెరువు ఎస్ఐ

- **తనలోని ఔదార్యాన్ని చాటిన ములకలచెరువు ఎస్ఐ నరసింహుడు..**
- **గొప్ప మనసుతో స్పందించి దగ్గరుండి తన సొంత నిధులతో అనాధ శవానికి అంత్యక్రియలు..**



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :** అన్నమయ్య జిల్లా :-: ఎలాంటి ఆసరాలేని తనకంటూ ఎవరూ లేని ఓ అనాధ శవానికి అంతా తానై కుటుంబ సభ్యుడిలా వ్యవహరించి తన సొంత నిధులతో అంత్యక్రియలు జరిపించిన ములకలచెరువు ఎస్ఐ నరసింహుడు చేసిన గొప్ప ఔదార్యానికి ములకలచెరువు స్థానిక గ్రామవాసులు మరియు ములకలచెరువు వాసులు ప్రశంసిస్తున్నారు. స్థానిక నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రమైన గాలేటి వారి పల్లి గ్రామ సమీపంలోని ఓ గూడులో తలదాచుకొని సుమారు 20 సంవత్సరాలుగా భిక్షాటన చేస్తూ కాలం వెలదీస్తున్న ఓ వృద్ధుడు మంగళవారం తలదాచుకున్న గూడు లోనే మృతి చెందాడు. గ్రామస్తులు సమాచారమివ్వడంతో ములకలచెరువు ఎస్ ఐ నరసింహుడు హుటాహుటిన వృద్ధుడు మరణించిన ఆ గూడు వద్దకు చేరుకున్నాడు. ఆ వృద్ధుడికి ఎలాంటి ఆసరా లేదు. తన వాళ్లంటూ ఎవరూ లేరు. భిక్షాటనతో కడుపు నింపుకుంటూ ఆ షెల్టర్లో తలవాల్చుకునేవాడు. మానవతా వాదంతో చలించిపోయిన ములకలచెరువు ఎస్ ఐ నరసింహుడు ఆయన అంతక్రియలు చేసేందుకు ముందుకొచ్చారు. అంతా తానై కుటుంబ సభ్యుడి లా భావించి తన సొంత నిధులతో ఆ వృద్ధుడికి అంత్యక్రియలు చేశారు. ఆయన చేసిన గొప్ప మనసుకు చుట్టుపక్కల గ్రామవాసులతో పాటు ములకలచెరువు వాసులు హాట్సాఫ్ చెప్తూ ఆయన చేసిన సేవను కొనియాడారు. ఈ అంత్యక్రియ కార్యక్రమానికి డాక్టర్ కళ్యాణ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోనంగి శ్రీనివాసులు, కోనంగి హరీష్, దేరంగుల మస్తాన్, పూజారి హనుమంతు యువకులు కోనంగి ప్రశాంత్, విష్ణు, జహీర్ సహకారమందించారు. ఎస్ ఐ నరసింహుడు స్వతహాగా అనాధ శవాన్ని భుజాలపై మోస్తూ సమాధి వద్ద అంత్యక్రియ కార్యక్రమాన్ని జరిపించారు. ఈయన చేసిన గొప్ప ఔదార్యాన్ని ప్రజలంతా మెచ్చుకున్నారు. ఎలాంటి ఆసరా ఎవరూ లేని వ్యక్తికి సొంత నిధులతో అంత్యక్రియలు జరిపించి తనలోని గొప్ప మాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు.

# 11వ తారీఖున తంబళ్లపల్లి ఎంపీపీ ఎన్నికలు

- **11వ తారీఖున తంబళ్లపల్లి ఎంపీపీ ఎన్నికలు జరగనున్నాయని ఇంచార్జ్ ఎంపీడీవో వెల్లడి ..**

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :** అన్నమయ్య జిల్లా :-: స్థానిక నియోజకవర్గ పరిధిలోని తంబళ్లపల్లి ఎంపీపీ ఎన్నిక ఈనెల 11వ తేదీన జరగనున్నట్లు ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లి మాజీ ఎంపీపీ అనసూయమ్మ ఈఏడాది అక్టోబర్ 13న తన వ్యక్తిగత కారణాలవల్ల ఎంపీపీ పదవికి రాజీనామా చేశారని ఎంపీపీ అనసూయమ్మ పై పది మంది ఎంపీటీసీలు అవిశ్వాసం ప్రకటించడంతో అక్టోబర్ 27వ తేదీన ఎంపీడీవో పట్నాయక్ మెజారిటీ ఎంపీటీసీల ఆమోదంతో జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు ఆదేశాల మేరకు కోసువారిపల్లి ఎంపీటీసీ మండల ఉపాధ్యక్షురాలు చిటికి శ్యామలమ్మను ఇంచార్జ్ మండల పరిషత్ అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేయించామని ఆయన తెలిపారు. కానీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ పలు మండల పరిషత్ అధ్యక్షుల ఎన్నికలు ఈనెల 11వ తారీకున గురువారం 11 గంటలకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలైన చిత్తూరు జిల్లా లోని విజయపురం, నింద్ర, తిరుపతి జిల్లా లోని ఏర్పేడు, వరదయ్యపాలెం, సత్యవేడు తో బాటు అన్నమయ్య జిల్లా లోని తంబళ్లపల్లి ఎంపీపీ ఎన్నికలు జరగనున్నాయని ఎంపీడీవో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 11వ తారీకున గురువారం 11 గంటలకు మండలంలోని 11 మంది మెజారిటీ ఎంపీటీసీలు ఆమోదంతో ఎంపీపీ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ విలేకరులకు తెలిపారు. ఈ ఎన్నిక నిర్వహణ తంబళ్లపల్లె స్పెషలాఫీసర్ డివిల్డిఓ అమరనాథరెడ్డి సారథ్యంలో జరగనుందని ఈ సందర్భంగా 11 మంది ఎంపీటీసీ సభ్యులకు మాత్రమే అనుమతుంటుందని ఆయన వెల్లడించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు గట్టి భద్రత



ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎంపీడీవో కార్యాలయం వద్ద గట్టి భద్రత మధ్య పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ విలేకరులకు తెలిపారు..

# వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలానికి భద్రత ఏర్పాట్లు..!

### భూ కబ్జాదారుల నుండి భూ - సంరక్షణ కొరకు సర్వే నిర్వహించి గట్టి భద్రత.. సెక్రటరీ నవీన్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :** అన్నమయ్య జిల్లా :-: స్థానిక నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రమైన స్థానిక మదనపల్లి రోడ్డులో గల ఎన్ హెచ్ 42 జాతీయ రహదారి కి కూత వేటు దూరంలో గ్రామ సచివాలయం పక్కన వున్న ములకలచెరువు వ్యవసాయ మార్కెట్ కమిటీకి చెందిన ఎకరాలు 2.79 సెంట్లు గల భూమి రక్షణ కొరకు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సెక్రటరీ నవీన్ కుమార్ రెడ్డి పరవేక్షణలో సభ్యులు బాలాజీ నరసింహారాజు, రహీం, సునీల్ వీరంతా ఏకమై సర్వేయర్ ద్వారా భూ సర్వే నిర్వహించి గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సెక్రెటరీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూ కబ్జాదారుల నుండి అక్రమణాలకు గురికాకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని సర్వే నిర్వహించి భద్రత ఏర్పాట్లు చేయాలని పై అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో అక్కడికి వెళ్లి సర్వే నిర్వహించి భద్రత ఏర్పాట్లు చేశామని ఎలాంటి ఆక్రమణలకు మరియు భూకబ్జాదారుల నుండి కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు..

# గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ కుమార్...



**నేటి సాక్షి,నారాయణపేట, డిసెంబర్ 9 :** గ్రామ అభివృద్ధికి ఎలిగండ్ల గ్రామ ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు అనిల్ కుమార్ కోరారు. మంగళవారం నాడు మరికల్ మండల పరిధిలోని ఎల్లిగండ్ల గ్రామంలో చాకలి లక్ష్మీ బాలు ప్రచారం మరికల్ మండల పరిధిలోని ఎలిగండ్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి చాకలి బాలు ప్రచారం మంగళవారం ఇంటింటా నిర్వహించారు. ఎలుగండ్ల గ్రామం అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ అభ్యర్థి కె మీ అమూల్యమైన ఓటు వేయాలని వారు గ్రామస్తులను గ్రామంలోని వాడు నా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతు, రజాక్ హుస్సేన్, నబి, అనిల్ కుమార్, సురేందర్ గౌడ్, చాకలి చంద్రయ్య,, ఆనంద్ కుమార్ ,గోవర్ధన్ గౌడ్, రాజు,హనుమంతు, ఎర్రన్న, రమేష్ రామాచారి భీమేందర్ రెడ్డి, కే. సాయిలు దాసరి వెంకటయ్య, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

# 'ఒక దేశం - ఒకేసారి ఎన్నికలు' లక్ష్యం..

### జమిలి ఎన్నికల నిర్వహణకు ప్రవేశపెడుతున్న బిల్లులకు శాసన సభ్యుల ఆమోదం అవసరమా..!



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :** అన్నమయ్య జిల్లా :-: 'ఒక దేశం - ఒకేసారి ఎన్నికలు' లక్ష్యంతో దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రవేశపెడుతున్న బిల్లులకు రాష్ట్రాల శాసనసభల ఆమోదం అవసరం లేదని లా కమిషన్ సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి తెలిపింది. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగంలోని మౌలిక స్వరూపాన్ని మార్చేందుకు ఏమీ ప్రయత్నించడం లేదని పేర్కొంది. సమాఖ్య నిర్మాణానికి రాజ్యాంగ నిబంధనలను మార్చుడం లేదని స్పష్టం చేసింది. ఈ బిల్లులకు సంబంధించి ఇప్పటికే పలు వర్గాలతో చర్చించిన జేపీసీ లా కమిషన్‌తో కూడా విస్తృత చర్చలు జరిపింది. మరో రెండు నెలల్లో మరింత మంది నిపుణులు, సంస్థలతో చర్చలు జరిపిన తర్వాత నివేదికను రూపొందించి వచ్చే బడ్జెట్ సమావేశా లలోపు సమర్పించనుంది. ఈ నివేదికను బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. కాగా రాజ్యాంగంలోని 368వ అధికరణ కింద జమిలి ఎన్నికల నిర్వహణకు రాష్ట్రాల ఆమోదం అవసరం లేదని 23వ లా కమిషన్ చైర్మన్ జస్టిస్ దినేశ్ మహేశ్వరి జేపీసీ సభ్యులకు వివరించారు..

# కోటి సంతకాల సేకరణ సూపర్ సక్సెస్

- మదనపల్లె నియోజకవర్గంలో 50 వేల సంతకాల సేకరణ..
- పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంతకాల సేకరణకు మద్దతు..
- పార్టీ నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్‌లు, ప్రజాప్రతినిధుల సహకారానికి కృతజ్ఞతలు.. నిస్సార్ అహ్మద్



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :** అన్నమయ్య జిల్లా :-: కోటి సంతకాల సేకరణ సూపర్ సక్సెస్ గా ముగిసింది. మదనపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 50 వేల సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. పార్టీలకు, కులమతాలకతీతంగా సంతకాల సేకరణకు భారీ మద్దతు చేకూరింది. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద సక్సెస్ చేసిన పార్టీ కన్వీనర్ లు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు. బుధవారం జరిగే సంతకాల ప్రతుల తరలింపు కార్యక్రమానికి ప్రతి ఒక్క వైసీపీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుకు పెద్ద సంఖ్యలో ప్రజా స్పందన లభించిందని, కోటి సంతకాల సేకరణ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు చేరుకోవాల్సిన విషయమని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ పేర్కొన్నారు. మంగళవారం అవెన్యూ రోడ్డు లో గల వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిస్సార్ అహ్మద్, నియోజకవర్గ పరిశీలకులు అనీషా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం మదనపల్లె నియోజకవర్గంలో సూపర్ సక్సెస్ అయిందని వెల్లడించారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ద్వారానే వైద్య విద్య లభిస్తుందనే దృఢమైన నమ్మకం జగన్ మోహన్ రెడ్డి దేనని అన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ స్థాయి నుంచి విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, మండల కన్వీనర్‌లు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, మదనపల్లె మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటీసీల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజల నుంచి స్పందన లభించిందని, కుల, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా కోటి సంతకాల సేకరణకు మద్దతు ఇచ్చారని వివరించారు. సేకరించిన సంతకాల ప్రతులను ఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు. అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సంతకాల ప్రతులను రాయచోటి వైసీపీ కార్యాలయానికి చేర్చడానికి బుధవారం మదనపల్లె నుండి తీసుకుని వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు అవెన్యూ రోడ్డు వైసీపీ కార్యాలయం నుండి రాయచోటికి తీసుకుని వెళ్ళే కార్యక్రమానికి మదనపల్లె నియోజకవర్గం లోని ప్రతి వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని నిస్సార్ అహ్మద్ కోరారు..

# కుప్పం, కాణిపాకం జాతీయ రహదార్లకు మహర్ధశ

- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ చొరవతో కుప్పం, కాణిపాకం జాతీయ రహదార్లకు మహర్ధశ
- ఎన్డీఏ సర్కార్ సహకారంతో చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎన్.హెచ్.ఏ.ఐ కనెక్టివిటీ
- ప్రాంతీయ అభివృద్ధికి దోహద పడనున్న రోడ్ల అనుసంధానం
- త్వరలో పనులకు శ్రీకారం చుట్టనున్న జాతీయ రహదారుల సంస్థ
- భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు -09:** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చొరవతో కుప్పం, కాణిపాకం జాతీయ రహదార్లకు మహర్ధశ పట్టనుంది. కుప్పం–హొసూర్–బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే, కాణిపాకం టెంపుల్ లింక్ రోడ్ – ఎన్ ఎచ్–140లకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.. ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ అంశాన్ని లిఖిత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించగా.., స్పందించిన భారత ప్రభుత్వం రహదారుల అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., జాతీయ రహదారుల అనుసంధానం పై స్పందించారు, ఆంధ్రప్రదేశ్, చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న తోడ్పాటు ఎనలేనిదని కొనియాడారు. ఏపీకి బాసటగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా రహదారుల అనుసం ధానానికి సంబంధించి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మరిన్ని వివరాలు మీడియాకు వెల్లడించారు. భారతదేశంలోని జాతీయ రహదారులను మెరుగుపరచడం , అనుసంధానం చేయడం ద్వారా రవాణా సౌకర్యాలను, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచడం, వాణిజ్యం, పర్యాట కాన్ని ప్రోత్సహించడం, ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచేందుకు దోహద పడుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా రవాణా సమయాన్ని, ప్రమాదాలను తగ్గించేందుకు ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ తోడ్పడుతుందని చెప్పారాయన. అదేసమయంలో ప్రాంతాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడం ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ లక్ష్యమన్నారు. ఈ నేపథ్యంలోనే తాను కుప్పం–హొసూర్–బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే– కాణిపాకం టెంపుల్ లింక్ రోడ్ – ఎన్ ఎచ్–140 ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి ఫలితాన్ని రాబట్టినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా కుప్పం–హొసూర్–బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే( 56 కి.మీ) ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ ద్వారా రాష్ట్రాల మధ్య స్నేహ పూరిత బంధాలను బలోపేతం చేస్తుందనీ, పారిశ్రామిక వృద్ధికి మద్దతు ఇస్తుందనీ, వ్యవసాయ–పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధిని పెంపొందిస్తుందనీ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు. అలాగే బికాణిపాకం టెంపుల్ లింక్ రోడ్ – ఎన్ ఎచ్–140 స్పూర్ 0.75 కి.మీ పొడవును మెరుగు పరచడం వల్ల కాణిపాకం ఆలయానికి రాకపోకలు సాగించేందుకు యాత్రికులకు సౌలభ్యంగా ఉంటుందని, ప్రాంతీయ అందుబాటును పెంచుతుందని తెలియజేశారు. ఈ ప్రాజెక్టులను వరుణ్ అగర్వాల్, సీజీఎం (టెక్నికల్), ఎన్‌హెచ్ఏఐ, న్యూ ఢిల్లీ వారు స్వీకరించారని,వారి మద్దతుతో, DPRల తయారీ కోసం టెండర్‌బి 2025 సెప్టెంబర్‌లో పిలవబడిందన్నారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన బిడ్‌లు 2025 అక్టోబర్ 1న అందాయని అంచనా ప్రక్రియ సమావేశంలో బిడ్‌దారులు పాల్గొని, ఓ నిర్ణయానికి వచ్చారని, టెండర్ కేటాయింపులు 2025 డిశంబర్15.న జరగనుందని ఆయన తెలిపారు. జాతీయ రహదారుల సంస్థ త్వరలో పనులకు శ్రీకారం చుట్టనుందని, దీంతో కుప్పం, కాణిపాకం జాతీయ రహదారులకు మహర్ధశ పట్టనుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీకి సంబంధించిన వివరాలను వివరించారు.

# కెసిఆర్ దీక్ష అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**నేటి సాక్షి,నారాయణపేట, డిసెంబర్ 9 :** కెసిఆర్ దీక్ష అమ–రుల అగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాది లాంటిది అని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసిన అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన అంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రేడ్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో కెసిఆర్ ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాన్ని నడిపి ఆనాటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి రాష్ట్ర ప్రక్రియను ప్రారంభం





చేస్తున్నాం అని ప్రకటింపజేసినచరిత్ర కేసీఆర్ కి దక్కుతుందని ఆయన కొనియాడారు ఆరోజు ఎంతమంది విద్యార్థులు అమరుల అయ్యారని వారి ప్రాణ త్యాగం ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాది రాయల అయిందని వారన్నారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు కొని పదేళ్లపాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమం పథకాలు చేపట్టి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన చరిత్ర కేసీఆర్ కే దక్కుతుందన్నారు తెలంగాణ రాష్ట్రం ఉన్న అన్నిరోజులు కేసీఆర్ పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని దానిని చెడిపే సత్తా ఎవరికి లేదని ఆయన తెలిపారు. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విషయంలో దొంగ వైఖరి వాలంబించడం వలననే వందలాది మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందని దానికి కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలను నిలువుగా మోసం చేసిందని తెలిపారు 6గ్యారెంటీ లో ఒకటి కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు స్థానిక సమస్య ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి నరసింహ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా,పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు, అన్వర్ హుస్సేలు జగ్గలి రాములు, మొగిలప్ప జుట్ల శంకర్, శివారెడ్డి,సాగర్ కుమారి రవి మన న్ రాజు, ఎలిగండ్ల బాలప్ప,వినోద్ అమ్రేష్,నేతాజీ రెడ్డి,ఈశ్వర్ యాదవ్, నరసిం హులునా యుడు ,అప్పి గౌడు,నవీన్ గౌడ్ లు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి జంబోరిలో జ్యోతి హై స్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతిభ



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు నవంబర్ 23 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని లక్నో లో నిర్వహించిన 19 వ జాతీయ జంబోరి లో పాల్గొన్నరానీ పాఠశాల డైరెక్టర్ మరియు జగిత్యాల జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యాల హరి చరణ్ రావు తెలిపారు. జాతీయ స్థాయి జంబోరి కార్యక్రమంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ లోని లక్నో లో " వికాసిత్ యువ – వికాసిత్ భారత్" అనే నినాదం తో నిర్వహించిన జంబోరి క్యాంప్ కి జగిత్యాల జిల్లా నుండి 16 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ వెళ్లగా మన జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ నుండి 6 స్కౌట్స్ అండ్ 2 గైడ్స్ పాల్గొన్నారు అని తెలిపారు. స్కౌట్స్ విభాగం నుండి గౌతం కృష్ణ , వరుణ్ తేజ, బద్రీనాట్, వివేక్ , విశ్వతేజ, వశిష్ఠ సాయి, గైడ్స్ విభాగం నుండి కౌశికి, శ్రీనిధి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యాలు, బిపి ఎక్సర్సైజ్, క్యాంప్ క్రాఫ్ట్, నాటింగ్స్, రంగవల్లి, శారీరిక సామర్థ్యం మొదలగు పోటీలలో పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ కొలగని మధు సుధన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, స్కౌట్ మాస్టర్ వేంకటేశ్వర్లు, వినోద్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఆరవ వార్డు సభ్యులుగా రఘుపతి రెడ్డి

## అభినందించిన జిన్నారం గ్రామస్తులు



**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 9 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో ఆరో వార్డు సభ్యులుగా రఘుపతి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్న పట్ల మంగళవారం నాడు గ్రామస్తులు అభినందించారు. అదేవిధంగా జిన్నారం గ్రామంలోని వెంకటేశ్వరమ్మ వెంకటేష్ గౌడ్ ల ఆధ్వరంలో జోరుగా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. తమ ఓట్లను కత్తెర కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి సహకరిస్తానని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలమ్మ, చెన్నప్ప,, తిమ్మన్న, కాజా, సత్యం, కృష్ణయ్య నరసింహులు,భీమేష్,బాలు, లక్ష్మీ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## జిన్నారంలో జోరుగా వాకిటి విజయలక్ష్మి ఎన్నికల ప్రచారం



**నేటి సాక్షి,నారాయణపేట, డిసెంబర్ 9:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి గ్రామానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత దక్కిందని వాకిటి విజయలక్ష్మి అన్నారు. మరికల్ మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో మంగళవారం నాడు గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో వాకిటి జయలక్ష్మి శ్రీనివాస్ జోరుగా నిర్వహించారు. జిన్నారం గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామంలో మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకే ఓటు వేయాలంటూ ప్రతి వార్డులో ఇంటింటి ప్రచారాన్ని వాకిటి జయలక్ష్మి శ్రీనివాస్ నిర్వహించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని కొనసాగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకే ఓటు వేయాలంటూ వాకిటి విజయలక్ష్మి గ్రామంలోని ప్రతి వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వాకిటి విజయలక్ష్మి శ్రీనివాస్ వెంట ప్రచారంలో నాయకులు ఠాగూర్ నాయక్ చెన్నప్ప చిన్న బాలస్వామి దొబ్బలి మంగమ్మ వెంకటేష్ గౌడ్ శంకరమ్మ బర్ల అశోక్ నంగి గోవిందమ్మ కురువ వెంకటేష్ కుమ్మరి వెంకటేష్ చంద్రశేఖర్ రెడ్డి మల్లికార్జునెడ్డి నంగి మహేశ్వర్ రెడ్డి వాకిటి శ్రీనివాస్ సంజీవ ముదిరాజ్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

## పసుపుల మాజీ సర్పంచ్ రాజు....

**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 9 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి గ్రామానికి పంపిణీ చేయడం జరిగిందని పసుపుల గ్రామ మాజీ సర్పంచ్ రాజు అన్నారు. మంగళవారం నాడు నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మిట్టమీది వెంకటేశ్వరమ్మ ఇంటింటి ప్రచారం జోరు గా ఉప్పందుకుంది. మంగళవారం నాడు భారీ సంఖ్యలో ఓటర్లతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కత్తెర గుర్తుకే తమ అమూల్యమైన ఓటు వేయాలంటూ జోరుగా ప్రచారం నిర్వహించారు. పసుపుల గ్రామం అభివృద్ధి చెందాలంటే మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకే వేయాలంటూ మిట్టమీది వెంకటేశ్వరమ్మ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి రాధా చారి శ్రీనివాసులు నర్సమ్మ రామన్ గౌడు లక్ష్మమ్మ ఎం రాజు రఘుపతి గౌడ్ శ్రీనివాస్ రెడ్డి నారాయణరెడ్డి జనార్దన్ రెడ్డి లింగప్ప అడిగప్ప సుధాకర్



మాజీ సర్పంచ్ రాజు మహేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జయమ్మ బుచ్చిరెడ్డి వెంకటయ్య గౌడ్ అనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రచ్చకెక్కిన జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వ్యవహారం

- **విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాల్సిన గురువులే ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం సిగ్గుచేటు.. తిరుపతి ఎంపీ గురుమూర్తి**

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :** అన్నమయ్య జిల్లా :-: జాతీయ సంస్కృత యూనివర్శిటిలో లైంగిక వేధింపుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బాధిత యువతి వీడియో స్టేట్‌మెంట్ ను తిరుపతి మహిళా పోలీసులు రికార్డు చేశారు. ఆ బాధితురాలి వద్ద కీలకమైన వివరాలను మహిళా పోలీసులు రాబట్టారు. ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్ పలు మార్లు లైంగికంగా వేధించారు. ఆ వేధింపులు తట్టుకోలేక పైఅధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడ్డాను. అయితే ప్రొఫెసర్ శేఖర్ రెడ్డి వద్ద మన ఇద్దరి వీడియో ఉందని చెబుతూ లక్ష్మణ్ బెదిరించాడు. ఆపై పలుమార్లు లైంగికంగా వేధించాడని వివరించింది. ఈ క్రమంలో లక్ష్మణ్‌కు కఠినమైన శిక్ష పడాలని ఆ బాధ్యత యువతి మహిళా పోలీసుల వద్ద ఆవేదన వ్యక్తం చేసింది. తిరుపతి వెస్ట్ స్టేషన్ నుంచి మహిళా పోలీసుల బృందం ఒడిశాలోని జార్స్ఫూర్‌లో వున్న బాధితురాలిని కలిశారు. ఆ యువతీని విచారించి వీడియో స్టేట్ మెంట్ రికార్డు చేశారు. బాధితురాల స్టేట్ మెంట్ ఆధారంగా ఇద్దరు ప్రొఫెసర్లను పోలీసులు అరెస్టు చేసే అవకాశం కనిపిస్తోంది.






## పార్లమెంట్‌లో ప్రస్తావన..

తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటన పార్లమెంట్‌లోనూ చర్చ జరిగింది. లోక్‌సభలో సోమవారం అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ద్వారా వైయస్‌ఆర్‌సీపీ మద్దిల ఎంపీ గురుమూర్తి విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. బీఈడీ మొదటి సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థినిని అదే వర్సిటీలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగికంగా వేధించారని సభలో మాట్లాడారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని బెదిరించారన్నారు. అది అత్యంత హేయమ చర్యగా అభివర్ణించారు. దళిత విద్యార్థినిపై ఇటువంటి దురాగతం జరగడం పట్ల పార్లమెంట్ వేదికగా ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## కేసు నమోదు..

విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాల్సిన గురువులే ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం తిరుపతి ప్రతిష్టకు దెబ్బతీస్తోందని ఎంపీ పేర్కొన్నారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణకుమార్ విద్యార్థినిపట్ల ప్రవర్తించిన తీరుపై తిరుపతి వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. విశ్వవిద్యాలయం ఇంచార్జ్ రిజిస్ట్రార్ రజినీకాంతుక్లా ఫిర్యాదు మేరకు వెస్ట్ పోలీసులు 183/2025 కేసు నమోదైందని ఎస్పీ కార్యాలయం తెలిపింది. దీనిపై విచారణకు తిరుపతి డీఎస్పీ భక్తవత్సలంను దర్యాప్తు అధికారిగా, ఇద్దరు మహిళ ఎస్ఐలను సహాయ అధికారులుగా నియమించారు..

# క్లిష్టమైన శ్వాసకోశ, గుండె కేసులపై నిపుణుల చర్చలు



## ఎయిమ్సార్‌లో క్లినికల్ మీటింగ్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, డిసెంబర్ 9: అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్‌ఆర్)లో మంగళవారం నిర్వహించిన క్లినికల్ మీటింగ్‌లో శ్వాసకోశ, అత్యవసర వైద్య విభాగాలలో క్లిష్టమైన కేసులను ప్రదర్శించి, వాటిపై లోతైన క్లినికల్ విశ్లేషణ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో నిర్ణయాలు ఎలా తీసుకోవాలి, క్లిష్టమైన ఊపిరితిత్తుల సమస్యలు, హృదయపోటు కేసుల్లో సమయపాలనలాంటి అంశాలపై జరిగిన వివరణాత్మక చర్చలు వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్‌లకు విశేషంగా ఉపయోపడ్డాయి. తొలి సెషన్‌లో "వైట్ అవుట్ లంగ్" అంశంపై పీజీ విద్యార్థి డా. వి. అఖిల చేసిన కేస్ ప్రెజెంటేషన్ వైద్యుల దృష్టిని ఆకట్టుకుంది. ఎక్స్‌రేలో ఊపిరితిత్తి పూర్తిగా తెల్లబడే పరిస్థితుల్లో కారణాలు ఎలా గుర్తించాలి? రోగి పరిస్థితిని అంచనా వేసేందుకు ముందుగా చేయాల్సిన పరీక్షలు ఏమిటి? ప్రమాద సూచనలు ఏవి? వంటి కీలక అంశాలను ఆమె స్పష్టంగా వివరించారు. ఈ సెషన్‌కు డా. సాయి కృష్ణ పి. మోడరేటర్‌గా, డా. కె. గౌరీనాథ్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. తదుపరి సెషన్‌లో సీనియర్ రెసిడెంట్ డా. జ్యోతి రెడ్డి "స్టెమీ థ్రాంబోలైసిస్"పై ప్రాయోగిక పద్ధతులను వివరించారు. తీవ్రమైన హృదయపోటు (స్టెమీ) కేసుల్లో తక్షణ నిర్ణయాలు రోగి ప్రాణాలకు ఎంత కీలకమో ఆయన ఉదాహరణలతో వివరించారు. డోర్-టు-నీడిల్ టైమ్ తగ్గించడం, అత్యవసర విభాగంలో వేగవంతమైన చికిత్స ప్రారంభించడం వంటి అంశాలపై ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లినికల్ మీటింగ్స్ కోఆర్డినేటర్ డా. వి. రాజేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, ఫ్యాకల్టీ సభ్యులు, హౌస్ సర్జన్‌లు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేపర్ బ్యాలెట్ తో ఎన్నికలు నిర్వహిస్తే అనుమానాలన్నీ ఖతం

- **ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఎలన్ మస్క్ సహా అనేక మంది నిపుణుల విన్నపం..**
- **పార్లమెంట్ లో మిథున్ రెడ్డి ప్రస్తావన..**

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :**అన్నమయ్య జిల్లా :-: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను విపక్షాలు వ్యతిరేకిస్తుండడంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో మంగళవారం ఈ అంశంపై చర్చ జరిగింది. అందరికీ సౌకర్యంగా ఉంటే.. ఎస్ఐఆర్ తో మాకు ఎలాంటి ఇబ్బంది లేదని వైఎస్సార్‌సీపీ తరఫున ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే.. ఈ చర్చలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై మాట్లాడారు.

## అందరికీ సౌకర్యంగా ఉంటే..

ఎస్ఐఆర్‌తో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలి. వెబ్



కాస్టింగ్ ఫుటేజీ అన్ని రాజకీయ పార్టీలకు అందుబాటులో తీసుకురావాలి. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలనేదే మా అభిమతమని అందరికీ సౌలభ్యం గా ఉంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని మిథున్ రెడ్డి పార్లమెంటు సమావేశంలో ప్రస్తావించారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో సాయంత్రం 6గం. తర్వాత అకస్మాత్తుగా ఓటింగ్ శాతం పెరిగింది. ఆ తర్వాతే సుమారు 51 లక్షల ఓట్లు రికార్డయ్యాయి. మేము ఇచ్చిన ఫిర్యాదుల పైన ఈసీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. విజయనగరం పార్లమెంటులో కౌంటింగ్ సమయంలో 99 శాతం, పోలింగ్ సమయంలో 60 శాతం చార్జింగ్ ఉంది. ఈవీఎంలో చార్జింగ్ ఎలా పెరిగిందని అడిగితే సమాధానం లేదు. వీవీ ప్యాట్ స్లిప్పులు అడిగితే అప్పటికే తగలబెట్టామని చెప్పారు. వెరిఫికేషన్ కోసం ఈవీఎంలు అడిగితే వేరే వాటిని ఇచ్చారు. ఈసీ అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఫిర్యాదులు చేసిన ఉపయోగం ఉండడం లేదు. హిందూపురం పార్లమెంట్ ఎన్నికల్లో ఒక బూత్ లో వైసీపీ కి 472 ఓట్లు వస్తే అక్కడే అసెంబ్లీ ఎన్నికలలో మాత్రం ఒక్క ఓటు మాత్రమే వచ్చిందని తెలిపారు. ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని ఎలన్ మస్క్ సహా అనేక మంది నిపుణులు అంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం పేపర్ బ్యాలెట్ తో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అందుకే పేపర్ బ్యాలెట్ సిస్టంలో ఎన్నికలు నిర్వహించాలి. ఎన్నికలు నిర్వహిస్తే అనుమానాలన్నీ తొలగిపోతాయని మిథున్‌రెడ్డి అన్నారు.

# సి సి రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన - ఎం ఎల్ ఏ



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణ 21వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి,4వ వార్డులో చెరువు కట్ట పోచమ్మ ఆలయం దగ్గర 4 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.అంతకుముందు వార్డు అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ని DCC అధ్యక్షులు గాజంగి నందయ్య స్వగృహం లో ఎమ్మెల్యే ని శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్,స్థానిక మాజీ కౌన్సిలర్ అల్లే గంగసాగర్,క్యాదసు నవీన్, de ఆనంద్, ae అనిల్,నాయకులు నర్సన్న ,క్యాదసు నాగయ్యా,బాలే శంకర్ ,చెట్పల్లి సుధాకర్ దుమాల రాజ్ కుమార్,Tpbo శ్రీకర్, మాజీ కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, డీ సీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహించారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి




**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ):** గన్నేరువరం మండల కేంద్రంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని ఎస్సై జి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు గన్నేరువరం గ్రామంలో ప్రత్యేక కవాత్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సర్పంచ్ వార్డు సభ్యులు శాంతి కలగకుండా ఓ ఐదు లక్షలు ఉ ంటది భద్రతకు విఘాతం కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ గన్నేరువరం పోలీస్ సిబ్బంది పోలీస్ తదితరులు పాల్గొన్నారు

# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**నేటి సాక్షికొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 9 :** కొమరం భీం జిల్లాలో జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామాభివృద్ధిని మరింతగా ముందుకు తీసుకెళ్లవచ్చని ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన, గ్రామ సమస్యలకు సమ-ర్థవంతమైన పరిష్కారాలు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమన్నారు.ప్రతి గ్రామంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం మరియు పారిశుధ్య సమస్యలకు తక్షణ పరి ష్కారం కనుగొనడం కోసం స్థానిక సర్పంచ్ అభ్యర్థులు కీలకపాత్ర పోషిస్తారని. గ్రామాల ప్రజలకు సంప్రదాయ, సామా జిక, అభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించ డమే కాకుండా, కాంగ్రెస్ అభ్యర్థుల విజయంతో గ్రామా భివృద్ధి అవుతుందని.జిల్లాలోని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆత్రం సుగుణక్క ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో ఆసిఫాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్. అజ్మీర శ్యామ్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన



- మదనపల్లి జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు ముమ్మర స్థల పరిశీలన.. జిల్లా ఎస్పీ

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :**అన్నమయ్య జిల్లా :-: నూతనంగా ఆవిష్కరమవుతున్న మదనపల్లి జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయ ఏర్పాటుకు మంగళవారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పలు భవనాలను పరిశీలించడానికి విచ్చేశారు. ఆయన వెంట డీ ఎస్పీ మహేంద్ర విచ్చేసి ఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు పలు భవనాలను జిల్లా ఎస్పీ కి చూపించారు.

### మదనపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు అన్వేషిస్తున్నాం - ఎస్పీ

మదనపల్లి జిల్లా కేంద్రంలో గల ఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు పట్టణంలోని పలుచోట్ల భవనాలను పరిశీలించి, ఎంపిక కోసం అన్వేషిస్తున్నామని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. మదనపల్లికి వచ్చిన ఎస్పీ స్థానికంగా ఉన్న పలుచోట్ల ప్రభుత్వం, మిషనరి భవనాలను స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ నెలాఖరు లోపు ఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేస్తామని జనవరి 1 నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తామని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు..

# ఎన్నికల నిర్వహణ కు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు

- జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు - జిల్లా ఎస్పీ నితిక పంత్

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ :** జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు వాంకిడి, కేరమేరి, జైనూర్, సిర్పూర్(యు), లింగపూర్ మండలాల్లో 11-12-2025న జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ సంసిద్ధమని జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమా వళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సైలెంట్ పీరియడ్ అమలు పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి, అనగా 09-12-2025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉ ంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహార, నిఘా బృందాలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్ తో కట్టుది ట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికల కోసం 550 మంది పోలీసు అధికారులు,సిబ్బంది, 200 మంది ఇతర శాఖల సిబ్బంది మొత్తం 750 మందిని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మొదటి ఎన్నికలు పూర్తయ్యి వరకు జిల్లాలో 163 BNSS (144 సెక్షన్ )అమల్లో ఉంటుందని, ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా ఆ పైగా వ్యకులు గుంపులు గుమికూడరాదు. అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు అక్కడ సమూహాలుగా ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి ఏ విధమైన ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం.ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ నితికా పంత్ గారు కోరారు.



# రైతుల పెరుగుతున్న అవసరాలకు నిధులు సరిపోవడం లేదు

- వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఏటీఎంఏ) పథకం అమలు వివరాలు కోరిన ఎంపీ గురుమూర్తి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** లోక్‌సభలో ఏటీఎంఏ పథకం అమలు, నిధుల కేటాయింపు, వినియోగం, రైతులకు అందించిన ప్రయోజనాలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ సమగ్ర వివరాలు వెల్లడించింది. గత మూడు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ఏటీఎంఏ కింద రూ. 43.74 కోట్లు కేటాయించగా, రాష్ట్రం అధిక భాగం నిధులను వినియోగించినట్లు కేంద్రం తెలిపింది.తిరుపతి జిల్లాకు ఈ కాలంలో రూ. 7.24 లక్షలు కేటాయించగా, అవన్నీ పూర్తిగా వినియోగించారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు, రైతు ప్రదర్శనలు, ఎక్స్‌పోజర్ విజిట్లు, కిసాన్ మేళాలు, ఫార్మ్ స్కూల్స్ ద్వారా లక్షలాది మంది రైతులకు అవగాహన అందించగా, తిరుపతి జిల్లాలో 200కి పైగా కార్యక్రమాలు నిర్వహించి 7,800 మందికి పైగా రైతులను చేర్చుకున్నట్లు కేంద్రం తెలిపింది.ఈ సమాధానం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీ గురుమూర్తి, నిధులు కేటాయించినప్పటికీ రైతుల పెరుగుతున్న అవసరాలకు నిధులు సరిపోవడం లేదని కేంద్ర మంత్రికి లేఖ రాశారు. రైతుల శిక్షణ దినాల పెంపు, రైతు సమూహాలను బలపరచడం, ఎఫ్‌పీవో అభివృద్ధి, వాతావరణ అనుకూల వ్యవసాయం, పంట తర్వాత నిర్వహణ వంటి కీలక రంగాల్లో ఇంకా బలోపేతం అవసరమని ఈ లేఖలో కోరారు. కేంద్రం నిర్వహించిన ప్రభావ అధ్యయనంలో కూడా ఈ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి అని స్పష్టమైన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఏటీఎంఏ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు అదనపు నిధులు, మార్గదర్శకాలు జారీ చేయాలని ఎంపీ గురుమూర్తి కేంద్రాన్ని కోరారు. ఏటీఎంఏ బలోపేతంతో ఏపీ రైతుల అవగాహన, ఉత్పాదకత, ఆదాయ అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఎంపీ తెలిపారు.

# కాగజ్ నగర్ రిజిస్టర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శిలకు సన్మానం



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 9** :కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క , ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్ కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లకు శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా పనిచేస్తున్న పత్రికా మిత్రులకు ప్రజాస్వామ్యంలో ఫోర్త్ స్టేట్ గా వాస్తవాలు చూపిస్తూ నిరంతరం పనిచేస్తూ మంచి పేరు ప్రతిష్ట తీసుకొస్తూ జిల్లా అభివృద్ధికి తోడ్పడుతూ ముందుకు సాగాలని కోరారు . ఆసిఫాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్యాం నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలు చేరే వేసే నిరంతర ప్రక్రియ పాత్రికేయ మిత్రుల పాత్ర చాలా ముఖ్యమన్నారు.అదేవిధంగా తోటి పాత్రికేయ మిత్రులతో స్నేహభవంగా ఉండాలని, కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ కు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుర్గం నిరంజన్ కోశాధికారి. వెంకటేష్ రమేష్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి మద్దతు తెలిపిన...

## మరికల్ భూ సంరక్షణ కమిటీ



**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 9 :** పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో మంగళవారం స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగం మరికల్ భూ సంరక్షణ కమిటీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుప చెన్నయ్య, గుర్తు ఉంగరం,14 వార్డులలో భూ సంరక్షణ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని మద్దతు ప్రకటిస్తున్నామని భూ సంరక్షణ కో కమిటీ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి రిటైర్డ్ టీచర్ వెంకట్ రాములు, మరికల్ భూ సంరక్షణ కమిటీ కోశాధికారి మాదాసి కురువ రాచాల భీమరాజు, అధ్యక్షులు బసాయపల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు జి సుదర్శన్, మోడీ శ్రీరాములు, రాజ మల్లేష్, జి మల్లేష్, డి లక్ష్మయ్య, పెద్ద ఎంకమ్మ వాళ్ళ బొంత రాములు, బొంబాయి గోపాల్, పెద్ద ఎంకమ్మ వాళ్ళ లక్ష్మమ్మ, సబమ్మ, చిన్న లక్ష్మమ్మ, భూ సంరక్షణ కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రుద్రంగి మానాల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ

## తనిఖీ చేసిన సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాద్యతగా వ్యవహారించాలని అన్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ శ్రీనివాస్ ,సిబ్బంది ఉన్నారు.

# అవినీతిని నిర్మూలిద్దాం- దేశాన్ని అభివృద్ధి చేద్దాం



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్.అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి అని అన్నారు.1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయచ్చు అన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
10 డిసెంబర్ 2025


# ఆంధ్రప్రదేశ్‌కు అసలు బ్రాండ్ వ్యవసాయం

- దేశానికి దక్షిణ ధాన్యాగారంగా నిలిచిన రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుదే.. పేర్ని నాని

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :** అన్నమయ్య జిల్లా :-: కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిందంటూ మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జీఎస్డీపీ పెరిగిందని రెండు గంటల పాటు చెప్పి, మిగతా సమయం మొత్తం జగన్ ప్రభుత్వాన్నే తప్పుపట్టడమే చంద్రబాబు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాండ్ దెబ్బతిందని చెప్పడం హాస్యాస్పదమని, అసలు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అసలు బ్రాండ్ వ్యవసాయమేనని, దేశానికి దక్షిణ ధాన్యాగారంగా నిలిచిన రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుదేనంటూ పేర్ని నాని ఆరోపించారు. రైతు హితానికి అండగా నిలవాల్సిన ప్రభుత్వాన్ని, చంద్రబాబు గద్దెనెక్కినప్పటి నుంచి రైతు వ్యతిరేక దృక్పథమే నడుస్తోందని ఆయన విమర్శించారు. పచ్చదగా కోరుగా వైసీపీ 10 లక్షల కోట్లు అప్పులు చేసిందని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని అసెంబ్లీలో మాత్రం 3.33 వేల కోట్లు అన్నారని, ఎన్నికల సమయంలో మాత్రం 14 లక్షల కోట్లు అంటారా అని పేర్ని నాని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం 18 నెలల్లో 2.66 లక్షల కోట్లు అప్పు చేసిందని చంద్రబాబు చెప్పడం పూర్తిగా అసత్యమని ఆయన పేర్కొన్నారు. అప్పుల ప్రభుత్వం ఎవరిదని పేర్ని నాని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలోనే 1,941 కోట్ల ఆస్తులను మార్ట్ గేజ్ చేసి 25 వేల కోట్లు అప్పులు తెచ్చింది. చంద్రబాబు కూటమి ప్రభుత్వమేనని నాని అన్నారు. భవిష్యత్ మైనింగ్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి 9 వేల కోట్లు అప్పులు తెచ్చిన ప్రభుత్వానికి అప్పుల గురించి మాట్లాడే హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సంతకం, గవర్నర్ సంతకం లేకుండానే టీడీపీ ప్రభుత్వం అప్పులు తెచ్చుకున్న సందర్భాలు ఉన్నాయని, ఇది ఎంత దారుణమో ప్రజలు తెలుసుకోవాలని పేర్ని నాని అన్నారు.



### శ్వేతపత్రం ఇవ్వడానికి సిద్ధమా?..

మీరు తెచ్చిన అప్పుల డబ్బు ఎక్కడ ఖర్చయిందో శ్వేతపత్రం ఇవ్వడానికి చంద్రబాబుకు ధైర్యం ఉందా అని పేర్ని నాని సవాల్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రజల కోసం కష్టపడుతుంటే, టీడీపీ నాయకులు మాత్రం హెలికాప్టర్లు, విమానాల్లోనే తిరుగుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత జీడీపీ 13.5 అని చంద్రబాబు చెప్పడం పూర్తిగా తప్పని, జగన్ పాలనలో 10.5 అని ఎలా లెక్కపెట్టారో బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అసలు లెక్కలు కూర్చొని మాట్లాడుదామంటే సిద్ధంగా ఉన్నామన్నారు. రెండు సంవత్సరాల కోవిడ్ సమయంలో కూడా జగన్ ప్రభుత్వం దేశ సగటు కన్నా మంచి ప్రదర్శన ఇచ్చిందని పేర్కొన్నారు. పోర్టులు, మెడికల్ కళాశాలలు, గ్రామ సచివాలయాలు, అరుదైన స్థాయిలో ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్లు ఇలా ఎన్నో రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్ని నాని గుర్తుచేశారు..

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో టిడిపి బూత్ కమిటీ సమావేశం

- దుర్గ సముద్రం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మౌనిక ముని శేఖర్, పరిశీలకులు వాసు ఆధ్వర్యంలో టిడిపి బూత్ కమిటీ సమావేశం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం గ్రామంలో మంగవారము మండల తెలుగు దేశం పార్టీ పరిశీలకులు వాసు సమక్షంలో తిరుపతి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మౌనిక మునిశేఖర్ స్వగృహంలో తెలుగు దేశం పార్టీ బూత్ కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా మండల టీ.డి.పి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నార చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరూ కలసి కట్టుగా పనిచేయాలని కోరారు వచ్చే ఏడాది మార్చిలో పంచాయితీ ఎన్నికలు ఉన్నాయి మండలలో అన్నీ పంచాయతీ విజయానికి అందరూ కలసి కట్టుగా పనిచే యాలని కోరారు పంచాయితీలో సమస్యలు ఉ న్నాయా అని ప్రస్తావించగా ప్రస్తుతం మపంచాయతి వారు మార్కెట్



కమిటీ చైర్మన్ పదవి చేపట్టారు కాబట్టి తిరుపతి రాయల్ చెరువు ప్రధాన రోడ్డు నుండి గ్రామంలో వరకు రెండు వర సల సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్ని, బాబు రాయల్, గాజులరవి, చెంగ ల్ రాయల్, చంద్రశేఖర్, సుధాకర్ మోహన్ సురేంద్ర రెడ్డి శంకర్ డిల్లిజి చెంగయ్య యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# పారుమంచాల బ్రిడ్జి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



- పట్టించుకోని ఆర్ & బి అధికారులను సస్పెండ్ చేయాలి.. సిపిఐ , ఎం. రమేష్ బాబు

**నేటి సాక్షి 09 జూపాడుబంగ్లా :** జూపాడుబంగ్లా మండలం నుండి నంద్యాల జిల్లా కేంద్రానికి పారుమంచాల గ్రామానికి రాకపోకలకు ప్రధాన రహదారిగా ఉన్న పారుమంచాల బ్రిడ్జి నిర్మాణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ప్రభుత్వం అనుకున్న సమయానికి జరగలేదని, కాంట్రాక్టర్ ఆర్ అండ్ బి అధికారుల కుమ్మక్కు తో అధికారుల పర్యవేక్షణలో పనులు జరగడం లేదని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు కాంట్రాక్టర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని,,క్వాలిటి విజిలెన్స్ చే విచారణ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం... రమేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.. మంగళవారం పారుమంచాల బ్రిడ్జి పనులను పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పారుమంచాల బ్రిడ్జి నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులు విడుదలకు ఆదేశాలు జారీచేసిన పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నేటికీ నత్తనడకన పనులు జరుగుతున్నాయని అధికారులు పట్టించుకోవడంలేదని. ఎన్నో సంవత్సరాలుగా పారుమంచాల బ్రిడ్జి కోసం సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయని అయితే ప్రభుత్వం ఆర్ అండ్ బి ద్వారా నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ నిధులను సక్రమంగా సమయానికి బ్రిడ్జి పూర్తి చేసేందుకు ఉపయోగించాలని అలా కాకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని అధికారుల పర్యవేక్షణ లోపం కనబడుతుందని వారన్నారు.. దాదాపు కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మిస్తున్న బ్రిడ్జిని నాణ్యతగా నిర్మించాలని అవినీతికి చోటు లేకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. రెండు మూడు మాసాల క్రిందటి పనులు పూర్తి కావాల్సి ఉన్న పట్టించుకునే నాధుడు లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని వారు విమర్శించారు..అనేక నెలల నుండి పనులు నత్తనడకన జరుగుతున్నాయి కానీ పూర్తికాని పరిస్థితి నెలకొందని అలాగే పారుమంచాల నుండి పారుమంచాల గ్రామం వరకు రోడ్డు నిర్మాణం నాణ్యతగా లేదని చెడిపోయిందని తక్షణమే ఈ విషయం పై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి కాంట్రాక్టర్ రద్దు చేయాలని వారి కోరారు.. ఇవే కాకుండా అనేకచోట్ల ఆర్ అండ్ బి రోడ్లు ధ్వంసం అయ్యాయని అయితే పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేని పరిస్థితి ఉ oదన్నారు .తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు కార్యాలయాలు వీడి రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు సుధాకర్, రాజు లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమం లేదు. అభివృద్ధి లేదు..

- కూటమి ప్రభుత్వ విధివిధానాలపై దేవినేని అవినాష్ విమర్శలు..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 09 :** అన్నమయ్య జిల్లా :-: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు తమ వ్యతిరేకతను ఈ సంతకాల ద్వారా తెలియజేస్తున్నారని ఆయన అన్నారు. విజయ వాడలోని తూర్పు నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌లో సంతకాల సేకరణ చేపట్టామని, ఇప్పటికే 96 వేలకు పైగా సంతకాలు సేకరించామని అవినాష్ వెల్లడించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో కూడా 60 వేలకు పైనే సంతకాలు సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ సేకరించిన సంతకాలను నియోజకవర్గాల నుండి జిల్లా పార్టీ కార్యాలయం వద్దకు తీసుకువచ్చి, డిసెంబర్ 15వ తేదీన జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర పార్టీ కార్యాలయం వద్దకు పంపుతామని అవినాష్ ప్రకటించారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన అన్ని సంతకాలను డిసెంబర్



17వ తేదీన గవర్నర్‌కు అందజేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మరో వైపు దేవినేని అవినాష్ కూటమి ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. గత 18 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే సంక్షేమం లేదా అభివృద్ధి కార్యక్రమం ఒక్కటి కూడా చేపట్టలేదని తమ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి పనులు సాగాయని గుర్తు చేశారు. అలాగే ఈ నెల 8వ తేదీ దాటినా కూడా ఉద్యోగులకు జీతాలు పడలేదని, తమ పాలనలో ఒక్క రోజు ఆలస్యమైనా రభస చేసే అనుబంధ మీడియాకు ఇప్పుడు ఈ విషయం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పథకాలకు పేర్లు మార్చినప్పటికీ, వాటిని కూడా సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న అప్పులు ఏమైపోతున్నాయో తెలియడం లేదని, రాష్ట్రంలో సంక్షేమం లేదు. అభివృద్ధి లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# రైతు వేదికలో ఎలక్షన్ ప్రీ సై డింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్ ):** ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గన్నేరువరం రైతు వేదికలో ఎలక్షన్ ప్రెస్పై డింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎలక్షన్ విధినిర్వహణ ఏ విధంగా నిర్వహించాలో సిబ్బందికి శిక్షణ కార్యక్రమము అందించడం జరిగింది . ఎట్టి కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ ఎంఈఓ రామయ్య పోలింగ్ ఆఫీసర్స్ మరియు కార్యాలయం సిబ్బంది

# తెలంగాణా తల్లి విగ్రహ ఆవిష్కరణ

### కార్యక్రమంలో పాల్గొన్న ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ గారు



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ :** ఈరోజు ఆసిఫాబాద్ కలెక్టరేట్ లో తెలంగాణా తల్లి నూతన విగ్రహ ఆవిష్కరణ శుభ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ గారు పాల్గొన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం. డి నిజాం, గడ్డల సత్యనారాయణ, ఇరుకుల మంగ, మోర్లే విశ్వనాథ్, బట్టుపెల్లి కమలాకర్ మరియు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, బాలు మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 9:** భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు స్థానిక ఉన్నత పాఠశాలలో స్కూల్ సాయిల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా మట్టి నమూనా సేకరించు విధానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా వనరుల కేంద్రం చిత్తూరు వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రసన్న ఈ మేరకు వారికి అవగాహన కల్పించారు మట్టి పరీక్షలు చేయించుకున్నాడం వల్ల భూమిలోని పోషక పదార్థాలు ఎలా ఉన్నాయి లోపాల గురించి తెలుస్తుందన్నారు దాన్నిబట్టి ఎరువులు వాడకం వలన ఎరువులపై పెట్టుబడి అదనపు ఖర్చు తగ్గించుకోవడంతోపాటు నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చునని తెలియజేశారు విద్యార్థులకు మట్టి నమూనాలు తీయ విధానం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పుంగనూరు శివకుమార్ ఏవో లక్ష్మీ ప్రసన్న మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ ఎంఈఓ లు కేశవరెడ్డి తిరుమలమ్మ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పరిమళ ఉపాధ్యాయులు అరుంధతి శ్రీలత పూర్ణిమ అమృత కుమార్ ఏఈఓ శివశంకర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అధ్యాపకుల అభినంద సభ

- ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల
- ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సాంస్కృతిక వారధులు
- ఐక్యతా మరియు క్రమశిక్షణ పెంపొందుతుంది



**నేటి సాక్షి :** గుజరాత్ లో ని సర్దార్ పటేల్ యూనివర్సిటీ లో ఏడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ ఐక్యతా క్యాంప్ లో పాల్గొన్న దుర్గం మహేశ్వరి కి ఈరోజు కళాశాల విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు కలిసి అభినందన సభను ఏర్పాటు చేశారు. కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ఖని యూనివర్సిటీ పీ జీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఈ మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... విద్యార్థి దశలో ఎన్. ఎస్. ఎస్. ద్వారా ఐక్యతా మరియు క్రమశిక్షణ అలవాటు చేసుకుంటే జీవితాంతం విజయ పథంలో ముందుంటారు అని అన్నారు. జాతీయ ఐక్యతా క్యాంప్ లో పాల్గొనడం ద్వారా భారత దేశంలో ని అనేక సంస్కృతుల కలయికను ఒకే వేదిక మీద చూడొచ్చు అన్నారు. అనేక భాషల తో పరిచయం అవుతుంది అన్నారు. ఇంటిగ్రేషన్ క్యాంప్ వలన ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ యొక్క దివ్యమైన రూపం సాక్షాత్కరిస్తుంది అన్నారు. కాబట్టి వాలంటీర్లు ఇటువంటి సువర్ణ అవకాశాన్ని అంది పుచ్చుకోని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తను వరంగల్ కే డీ సీ లో డిగ్రీ చదువుకున్న రోజుల్ని, వారి గురువు సుధాకర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. మహేశ్వరిని అభినందిస్తూ మహేశ్వరి ఎన్. ఐ. సీ లో పాల్గొనడం ద్వారా మన గోదావరిఖని యొక్క యాస భాషతో పాటు తెలంగాణ సంస్కృతి ని భారత దేశం నలుదిశల వ్యాపింపజేయడంలో తనవంతు బాధ్యతను నిర్వర్తించింది అన్నారు. జన్మ నిచ్చిన తల్లిదండ్రులకు పిల్లలు ఇటువంటి సన్మానాలు ఎనలేని గౌరవాన్ని అందిస్తుంది అన్నారు. మహేశ్వరి ఎన్. ఎస్. ఎస్ ఇచ్చిన ప్రోత్సాహం తో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందనే ఆశా భావాన్ని వ్యక్త పరిచారు. విద్యార్థులు తమ టీచర్ తోను తల్లిద ండ్రులతోను సమయాన్ని వెచ్చించాలని సందే శమిచ్చారు. సన్మాన గ్రహీత దుర్గం మహేశ్వరి మాట్లాడుతూ... ఎన్. ఐ. సీ లో పాల్గొనే సువర్ణ అవకాశాన్ని కల్పించిన శాతవాహన విశ్వవిద్యాలయం NSS ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా మనోహర్ గారికి మరియు కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసింది. క్యాంప్ లో పాల్గొనడం ద్వారా భారతీయతలోని ఆప్యాయత, అనురాగం, సోదరభావం, ఐక్యతా భావం తెలిసొచ్చింది అన్నారు. గుజరాత్ లో ని సర్దార్ పటేల్ యూనివర్సిటీ మరియు స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఎంతో స్ఫూర్తినిచ్చిది అన్నారు. ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు, ఇతర ప్రోగ్రాం ఆఫీసర్లు డా ఎం నరేష్ డి కిరణ్మయి దుర్గం. మహేశ్వరి కి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ముఖ్య అతిథి డా మనోహర్ దుర్గం మహేశ్వరి కి మరియు తల్లికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. తోటి వాలంటీర్లు తమ ఆనందాన్ని వ్యక్త పరిచి హర్షాతిరేకాలు చేశారు.

# బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్చార్జిలు కరివేద మైపాల్ రెడ్డి భార్గవ భార్గవి రెడ్డి లు కోరారు గన్నేరువరం మైలారం చొక్కారావు పల్లి గ్రామాలలో మంగళవారం సంధ్య వేణి ప్రశాంత్ గాలి పెల్లి శంకర్ అరకొంతం అనిల్ కు మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు వివరించారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికైనా బ్రిడ్జి మంజూరు కోసం కృషి చేశాడు అన్నారు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించి మీకు అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కరివేద మైపాల్ రెడ్డి భార్గవ రెడ్డి గాలి పెల్లి శంకర్ అరకొంతం అనిల్ రెడ్డి తిప్పర్తి నికేష్ సంధ్య వేణి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# పేద బిడ్డకు వీ. హెచ్. ఆర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** పేద బిడ్డ కు వ్యాల్ల హరీష్ రెడ్డి (బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రామగుండం నియోజకవర్గం) ఆర్థిక చేయూత. మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్న సమక్షంలో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ దక్కించుకొని ఆర్థికంగా సాయం కోసం ఎదురుచూస్తున్న ఒక దళిత బిడ్డ సౌజన్య కు కాలేజీ ఫీ కోసం లక్ష యాభై వేల రూపాయలు (1,50,000/-) ఆర్థిక సహాయం చేయడం జరిగింది. సందర్భంగా హరీష్ రావు ఎంబిబిఎస్ విద్యార్థిని సౌజన్య కి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న సిద్దిపేటలోని తన ఆఫీసులో సంప్రదించమని తెలుపుతూ ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది కార్యక్రమం లో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు అభిలాష్ రంగినేని పాల్గొనడం జరిగింది.

# రామగుండం ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన తనిఖీ బృందం



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా మంగళ వారం రామగుండం ఏరియా హాస్పిటల్ ను తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి. రమేష్ బాబు, ఇతర సభ్యులు సందర్శించారు. కార్యక్రమానికి రామగుండం ఏరియా. 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, యస్ ఓ టు జియం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఏరియ రక్షణ అధికారి సాయి ప్రసాద్, తనికీ బృదం డాక్టర్ శేషగిరిరావు, కమిటి సభ్యులు హరి శంకర్ డిజియం (ఐ టి) కార్పొరేట్, రామగుండం ఏరియా హాస్పిటల్ ఎసియంవో డాక్టర్ బి అంబికా డాక్టర్ డివై సియంవో ప్రసన్నకుమార్, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ అరవింద్ పాల్గొన్నారు. అనంతరం ఏరియా హాస్పిటల్ నందు పి. యం. ఇ సెక్షన్ నందు ఉద్యోగుల రికార్డులను తనిఖీ బృందం పరిశీలిం చారు. సందర్భంగా ఉత్తమ సేవాలు ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహు మతులు అందజేశారు. సందర్బంగా తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి. రమేష్ బాబు మాట్లాడుతూ... ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి చెందుతుందని, అందుకు వైద్య బృందం చేస్తున్న సేవలు ఎంతో బాగున్నాయని అన్నారు. గతంలో భూగర్భ గనులలో ఎంతో పని ఒత్తిడికి గురి అయిన సందర్బంగా వివిధ వ్యసనాలకు అలవాటు పడేవారని ఇపుడు అంతయు మిషన్ మైనింగ్ తేలిక పాటి పనుల వలన కుడా కొందరు అబ్సెంటిజం వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి ఆరోగ్యవంతులుగా తీర్చుదిద్దుటకు డాక్టర్స్ మరియు మెడికల్ సిబ్బంది పూర్తీ భాద్యత తీసుకోవాలని తెలిపారు. కమిటీ సభ్యులతోపాటు డాక్టర్స్, స్టాఫ్ నర్స్ లు ఇతర అధికారులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ



- డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్.

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. విజయ్ దివస్ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలవేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ ఆమరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ. కేసీఆర్ అంటే పోరాటమని కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజునీ నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నామని నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదన్నారు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదని తెలంగాణ ఉద్యమంలో 3 రోజులు చాలా కీలకమైనవన్నారు. నిమ్స్‌లో కేసీఆర్ 11 రోజులు ఆమరణ దీక్ష ఫలితం డిసెంబర్ 9న ప్రకటన వచ్చింది. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేది కాదన్నారు. కార్యక్రమాల్లో మూల విజయ రెడ్డి, పాము కుంట్ల భాస్కర్ కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ గాధం విజయ, బాదే అంజలి చెలకలపల్లి శ్రీనివాస్ బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్రి వెంకటేష్, నారాయణదాసు మారుతి దొమ్మెటీ వాసు చల్లా రవీందర్ రెడ్డి పిల్లి రమేష్ మేడి సదానందం ఆర్నపల్లి శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ నీరటీ శ్రీనివాస్ కోడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ బాలరాజు గుంపుల లక్ష్మి గుర్రం పద్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల లో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు



- జగిత్యాల నియోజకవర్గ కేంద్రంలో జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు.

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** డిసెంబర్ 9 విజయ్ దివస్ సందర్భంగా కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, గులాబీ బెలూన్లు గాలిలోకి వదిలి, తాసిల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.

## ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ

తెలంగాణ ఉద్యమ సారధి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజుల ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలువడింది తెలంగాణ ప్రజల ఆకాంక్ష సహకారానికి తొలి అడుగుపడ్డ చారిత్రకమైన రోజు డిసెంబర్ 9 అని అన్నారు. తెలంగాణ తల్లిని మార్చిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పెట్టిన విగ్రహం కాంగ్రెస్ పార్టీ తల్లే అని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే గాంధీ భవన్ కు సకాల మర్యాదలతో గాంధీ భవన్ కు సాగనంపుతాం. రాష్ట్రం ఏర్పాటు వల్లనే ఇవాళ పిసిసి, సీఎం అవకాశం వచ్చాయి. తెలంగాణ ను వ్యతిరేకించిన వ్యక్తే సీఎం కావడం రాష్ట్ర దురదృష్టం. ఆరు గ్యారంటీ లలో అబద్దాలు తప్ప అమలు అయ్యింది ఏది లేదు. ఆసరా పెంపు లేదు, మహిళా లక్ష్మి, స్కూటీ లు, మంచి రోజులు పూర్తయినా తులం బంగారం ఊసేలేదు. ఉద్యమంతో రాష్ట్ర సాధనకు తొలి అడుగు పడిన రోజు డిసెంబర్ 9.

## కేసీఆర్ వల్లనే రాష్ట్ర సాధన సాధ్యం అయ్యింది

తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే పట్టుదలతో దీక్షను ప్రారంభించారు. నవంబర్ 29 న ఆమరణ దీక్ష ప్రారంభించి, డిసెంబర్ 9 ప్రకటన తో ముగించారు. బలి దేవత అన్న వ్యక్తే, అదే పార్టీలో చేరి, సీఎం అయ్యక బలి దేవత కే భజన చేస్తున్నాడు. తన ఊపిరి ఆగిన సరె, నాలుగు కోట్ల ప్రజలు స్వేచ్ఛ వాయువులతో ఊపిరి పీల్చుకోవాలని తన ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా దీక్ష పునినా వ్యక్తి కేసీఆర్ గారూ. కేసీఆర్ ఉద్యమ పటిమ, అమరుల త్యాగ ఫలం, విద్యార్థి, నిరుద్యోగ, యువత సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్రం కళ సాకరం అయింది.

## ఏనాటికైనా తెలంగాణ రాష్టానికి కేసీఆర్ గారే శ్రీరామ రక్షా.

ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ సమిండ్ల శ్రీనివాస్ శివ కేసరి బాబు శ్రీరాముల సత్య నారాయణ శ్రీధర్ రెడ్డి మహేందర్ మండల మరియు పట్టణ అధ్యక్షుడు ఏలేటి అనిల్ కుమార్ ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ తేలు రాజు జగిత్యాల ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావుపట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం BRS సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్ కమలాకర్ రావు చింతల గంగాధర్ వెంకటేశ్వర రావు దయాల మల్లారెడ్డి కొరుగంటి రాము వనమాల నిరంజన్ బోగ గంగాధర్ నక్క గంగాధర్ రాగుల రాజు సాగి సత్యం రావు మల్లేశం విజయ రామ రావు ముసిపట్ల లక్ష్మీ నారాయణ ఎల్లా రాజన్న కిషోర్ నాదేం శంకర్ రవి గంగారం మల్లేశం గంగారెడ్డి సాంబారి గంగాధర్ జలంధర్ రిజ్వాన్ గంగ రావు శ్రీనివాస్ గౌడ్ గంగిపెల్లి వేణుమాధవ్ పెండం గంగాధర్ ప్రశాంత్ రావు లక్ష్మణ్ రావు సాగర్ రావు సందకరి సురేష్ గాజుల శ్రీను తోట మహేష్ బాలే చందు లింగన్న భాస్కర్ నాయక్ సుమన్ మోహన్ నీలి ప్రతాప్ ప్రణయ్ అరవింద్ బత్తిని లింగన్న పోచమల్లు రాజేష్ నారపాక రవీందర్ చేనే తిరుపతి యోహాన్ వెంకట్ నవదీప్ రమేష్ జూనెడ్ జవీద్ చరణ్ వేణు శరత్ లోకేష్ మణి ఇమ్రాన్ రఫీక్ మహిళ నాయకులు అనురాధ లత కవిత సత్తెమ్మ సరిత బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు నాయకులు యువకులు మహిళలు నాయకులు యువకులు మహిళలు తదితరులు రైతులు నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
10 డిసెంబర్ 2025


# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సహకారం చేసిన ఏఐసీసీ అగ్రనేత శ్రీమతి శ్రీ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో శ్రీమతి సోనియా గాంధీ పాత్ర అపారమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ, ప్రజల మనసును గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన మహనీయ నాయకత్వం సోనియా గారిదేనని ఆయన అన్నారు. కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేసిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వబోతున్నామని హన్మంతన్న తెలిపారు. నాయకులు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లి, తెలంగాణ అభివృద్ధి పథంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలు కలగాలని, ఇంకా ప్రజాసేవలో మరెన్నో అడుగులు ముందుకు వేయాలని కోరుతూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ టి .లక్ష్మ రెడ్డి, ఎన్ . ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీసర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, ఆలేటి శ్రీనివాస్ రావు, ప్రకాష్, 132 అధ్యక్షులు బేకు శ్రీనివాస్, రంగయ్య, సయెద్ రఫాత్, హరియా నాయక్, మధు-సూదన్ రెడ్డి, వీరబాబు, అజమ్, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగమ్, అచ్చమ్మ, లలిత మరియు మైనారిటీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీరా అత్యధిక మెజారిటీతో గెలిచిన మా ఎమ్మెల్యే అనేది

## బిఆర్ఎస్ నాయకులు.



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 :** జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ లో పర్యటించిన కల్వకుంట్ల కవిత కుత్బుల్లాపూర్ పై కనీస అవగాహన లేకుండా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు పత్రికా ప్రకటన ద్వారా కల్వకుంట్ల కవిత పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీకి నీవు శని లాగా దాపురించావు. 2014 లో ఎంపీ గా గెలిచిన నీవు, 2019 లో నిజామాబాద్ లో ఓడిపోయి చెల్లని రూపాయిగా మిగిలిపోయావు. అయినా పెద్దలు కేసీఆర్ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. అయినా మేము తెలంగాణ జాతిపిత కేసీఆర్ బిడ్డగా మిమ్మల్ని గౌరవించాం. గత 10 సంవత్సరాలుగా కెసిఆర్ దేశానికి ఆదర్శంగా తెలంగాణ తీర్చిదిద్దిన విషయం గుర్తుకు లేదా...?జనం బాటలో జనం లేక విలవిలలాడుతూ మతిభ్రమించి తిరుగుతున్నావు. పెరికచెరువుపై నీవు చేసిన వ్యాఖ్యలు పూర్తి అవాస్తవం. ఒక జిల్లా మంత్రి లాగా తిరుగుతున్న నీవు ఎవరి పక్షాన పని చేస్తున్నావనేది ప్రజలకు అర్థమవుతూనే ఉంది..? రేవంత్ రెడ్డి బంధువు బి.ఎన్.రెడ్డి తో నీ భర్త అనిల్ 2500 కోట్ల స్కామ్ చేసింది గుర్తుకు వస్తలేదా...?లిక్కర్ స్కామ్ లో దొరికి తెలంగాణ మహిళలను కూడా అవమాన పరిచావు..?క్యూ న్యూస్ ఆఫీసు పై దాడులు చేస్తే ఇప్పటి వరకు నీపై చర్యలు లేవు.రాజీనామా చేసి నాలుగు నెలలైనా మీ ఎమ్మెల్సీ పదవిని ఎందుకు ఆమోదించలేదు. ఇంకోసారి ఇలాగే మాట్లాడితే కెసిఆర్ కూతురు అని కూడా చూడండి. సీఎం రేవంత్ రెడ్డినా...? కవితనా...? ఆయన మాట్లాడిందే, ఈమె మాట్లాడుతుంది. గతంలో కుత్బుల్లాపూర్ పర్యటనకు వచ్చిన నీవు కేంద్రంతో కొట్లాడయినా జగద్గిరిగుట్టలో బస్సు డిపో కట్టిస్తా అన్నావ్...? ఏమైంది నీ మాట...?అడికోర్ పెట్టుబడులపై మాట్లాడండి. రేవంత్ రెడ్డి, మీరు డైరెక్టర్లుగా ఉన్న ఈ కంపెనీలో పెట్టుబడులపై ముందు మాట్లాడండి.రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో 300 డివిజన్లలో పోటీ చేసి 200కు పైగా మళ్లీ గ్రేటర్ ఇలాకాలో జెండా ఎగరవేస్తాం. కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తాం. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, ఇస్మాయిల్, శివా నాయక్, మహిళా నాయకురాలు అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


# జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర

- **జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే...**
- **జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర**
- **టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య**
- **ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా మహాసభ**




**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 :** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర" నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘం అధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నారని, ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనుక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో- కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో- కన్వీనర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గం టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్,మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్, సహాయ కార్యదర్శులుగా శంకర్, సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు,కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా బాల్ రాజ్ పటేల్,కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య, రాజు, కొండల్ రెడ్డి, చైతన్య, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యావపురం రవి ఎన్నికయ్యారు.

# ఇకముందు అయినా ఏకగ్రీవం అయ్యేనా?



**నేటి సాక్షి,నల్లబెల్లి, డిసెంబర్ 09 :**1960లో నీల రాజలింగం గుప్త ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికైన తరుణం తర్వాత నల్లబెల్లిలో ఒక్కసారి కూడా ఏకగ్రీవ ఎన్నిక నమోదు కాకపోవడం గ్రామ రాజకీయ చైతన్యానికి ప్రత్యేక ముద్ర వేసింది. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రతి ఎన్నికలో పోటీలు, ఆలోచనాత్మక ప్రచారాలు చోటుచేసుకోవడం నల్లబెల్లి ప్రజల జాగృతికి నిదర్శనం. అభిప్రాయ భిన్నతలు, అభివృద్ధికి చర్చలు, ప్రజల తీర్పు ఇవి అన్నీ ఈ గ్రామాన్ని రాజకీయ స్ఫూర్తికి ప్రతీకగా నిలబెట్టాయి. నేటికీ అదే ఉత్సాహం కొనసాగుతూ, ప్రజాస్వామ్య శక్తి ఏమిటో నల్లబెల్లి మరల చాటుతోంది.

# ఎన్నికల నిర్వహణ కు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు

## జిల్లా ఎస్పీ నితిక పంత్

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 9 :** జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు వాంకిడి, కేరమేరి, జైనూర్, సిర్పూర్(యు), లింగపూర్ మండలాల్లో 11-12-2025న జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ సంసిద్ధమని జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సైలెంట్ పీరియడ్ అమలు

పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి, అనగా 09-12-2025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. ఎన్నికలు శాంతియు-ుతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, నిఘా బృందాలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్ తో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికల కోసం 550 మంది పోలీసు అధికారులు,సిబ్బంది, 200 మంది ఇతర శాఖల సిబ్బంది మొత్తం 750 మందిని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మొదటి ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లాలో 163 %దీపూా% (144 సెక్షన్ )అమల్లో ఉంటుందని, ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా ఆ పైగా వ్యకులు గుంపులు గుమికూడరాదు. అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు అక్కడ సమూహాలుగా ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి ఏ విధమైన ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం.ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ నితికా పంత్ కోరారు.

# అక్రమంగా మద్యం తరలింపు..

## కేసు నమోదు చేసిన చందుర్తి ఎస్ఐ జె.రమేష్...



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా చందుర్తి మండలం రామారావు పల్లి గ్రామ నివాసి అయిన పెద్దిగారి మల్లేష్ తండ్రి మొగిలయ్య అను వ్యక్తి తన %యా08ఖజు%2802 స్విఫ్ట్ డిజైర్ కార్లో అక్రమంగా మద్యం(15.6) లీటర్లు గల కింగఫిషర్ బీర్ సీసాలు (24) తరలిస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం తనిఖీ లలో పట్టు పడడంతో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం చందుర్తి ఇన్చార్జి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నట్టు చందుర్తి ఎస్ఐ జె. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు..

# కొండాపూర్ పంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం

## తాటిపర్తి రాజమ్మ-తిరుపతి రెడ్డి ఎన్నిక



**నేటి సాక్షి, ఎండపల్లి(రియాజ్) :** తెలంగాణ రాష్ట్ర పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ మూడో విడత షెడ్యూల్ ప్రకారం మంగళవారం అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. దీంతో బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల తుది జాబితా విడుదల చేసి వారికి గుర్తులను కేటాయించారు. కాగా మండలంలో అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొండాపూర్ గ్రామానికి సర్పంచ్ జనరల్ మహిళ రిజర్వేషన్ కేటాయించగా ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో... వెల్గటూర్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి స్వయాన తల్లి 'రాజమ్మ-తిరుపతి రెడ్డి' ఒక్కరు మాత్రమే పోటిలో ఉండటంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. మిగిలిన వార్డు సభ్యుల ఎన్నికకు సంబంధించి పది వార్డులు ఉండగా ఏడు వార్డులు ఇదే తరహాలో 2వ వార్డు జాడి కళ్యాణి, 3వ వార్డు తనుగుల విజయ్ కుమార్, 5వ వార్డు దేవి సునీల్, 6వ వార్డు చిత్తారి అనూష, 7వ వార్డు చిన్న అంజయ్య, 8వ వార్డు ఎలగందుల రాజా, 10వ వార్డు గుమ్మడి రాజ్ కుమార్ లు ఏకగ్రీవం అయ్యారు. మిగిలిన 1, 4, 9 వార్డులకు ఈ నెల 17న ఎన్నికలు జరిగిన వెంటనే అధికారిక ప్రకటన. వీరు ఏకగ్రీవం కావడంలో కీలక నేతల హస్తం ఉన్నట్టు వినికిడి. ఏది ఏమైన ఎన్నికలు అంటే అభ్యర్థులు తగ్గేదేలే అనే ఈ రోజుల్లో కొండాపూర్ సర్పంచ్, పలువురు వార్డు సభ్యులు ఏకగ్రీవమైన తీరు ఆదర్శంగా నిలిచింది. గ్రామంలో ఐక్యత చాటేలా అభివృద్ధి లక్ష్యంగా అభ్యర్థులు, ప్రజలు తీసుకున్న నిర్ణయం పట్ల అభినందనలు వ్యక్తం అవుతున్నాయి.